



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 21-5-2025 పేజీలు: 15


# నేను చంద్రబాబు ప్రొడక్ట్

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**మధురవాడ, మే 20, మేజర్ న్యూస్ :** "చంద్రబాబు నాయుడి ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నేను ఆయన ప్రొడక్ట్ అని చెప్పుకోవడానికి గర్వపడతాను" అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. పాలనా సంస్కరణలు, అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన చంద్రబాబు విజన్ కు దేశమంతా హారతులు పడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, చెన్నై ఎక్కడకు వెళ్లినా.. చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ ఉండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టమని అక్కడి మిత్రులు చెబుతుంటారని అన్నారు. మధురవాడ వి కన్వెన్షన్ లో మంగళవారం జరిగిన భీమిలి నియోజకవర్గం మినీ మహానాడులో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను ఎంతగానో ఇష్టపడతానని, పేద ప్రజలకు సంక్షేమాన్ని.. మహిళలకు ఆస్తి హక్కు, సమాన అవకాశాలు కల్పించిన యుగపురుషుడని కీర్తించారు. ప్రపంచంలోనే కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాజకీయ పార్టీ టీడీపీ అన్నారు. యువ నాయకుడు లోకేష్ ఇచ్చిన స్ఫూర్తితో కోటి సభ్యత్వాల మార్కును సాధించడం రాజకీయ చరిత్రలో అరుదైన అంశమని తెలిపారు. లక్ష సభ్యత్వాలతో రాష్ట్రంలో టాప్ 10 లో భీమిలి కూడా ఉండడం వెనుక గంటా రవితేజ కృషి ఎంతో ఉందని (తరువాయి 2వ పేజీలో)

# ఉత్కంఠకు తెర

## డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవిందరాజు





- ఏకగ్రీవంగా ఎన్నిక.. హైడ్రామాకు తెర
- కౌన్సిల్‌కు 59 మంది సభ్యులు హాజరు
- సభ్యులను ముందే లెక్కించి కౌన్సిల్ హాల్‌లోకి పంపించిన మేయర్ పీలా
- ఎన్నిక తర్వాత వచ్చిన గంటా
- మళ్లీ గైర్హాజరైన టీడీపీ ఆశావహులు



**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక హైడ్రామాకు తెరపడింది. రెండో రోజు కోరం ఉండడం ఎన్నిక ఏకగ్రీవమైంది. జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరాజు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. రెండు రోజుల పాటు నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయింది. అయితే కూటమి పార్టీల్లో రగిలిన చిచ్చు మాత్రం కొనసాగుతూనే ఉంది. రెండో రోజు జరిగిన ఎన్నికకు కూడా టీడీపీ ఆశావహ కార్పొరేటర్లు, వారి వర్గ సభ్యులు హాజరుకాలేదు. అయినప్పటికీ.. సోమవారం కోరం లేక వాయిదా పడిన ఘటనతో టీడీపీ అధినాయకత్వం నుంచి ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో మేయర్ పీలా శ్రీనివాస్ దగ్గరుండి ఎన్నిక (తరువాయి 2వ పేజీలో)

# ఉగ్ర లింకులపై ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరం

- సిరాజ్, సమీర్లపై వివిధ సెక్షన్ కింద కేసు నమోదు
- విశాఖ ఎన్ఐఏ కోర్ట్ లో నిందితులు హాజరు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** విజయనగరంలో కలకలం సృష్టించిన ఉగ్ర లింకులకు సంబంధించి ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా సిరాజ్, ఉర్ రెహ్మాన్, సమీర్ లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సిరాజ్ ఉర్ రెహ్మాన్ పై బి. ఎన్. ఎస్ యాక్ట్ 113(1), 147, 148, 149, 152 ఎక్స్ప్లోజివ్ సబ్స్టేన్స్ యాక్ట్ 4, 5., చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిరోధక చట్టం సెక్షన్లు 13,18 కింద కేసులు నమోదు చేశారు.సిరాజ్ నుంచి లెనోవో ట్యాబ్, వెయింగ్ మెషిన్, అల్యూమినియం పౌడర్, పొటాషియం నైట్రేట్, బ్లేడ్, ఆస్ట్రాల్ పైపు , పీవీసీ గమ్ వంటివి పోలీసులు సీజ్ చేశారు. మహ్మద్ సమీర్ ను ట్రాన్సిట్ వారెంట్ ద్వారా విజయనగరం తరలించారు. దీనికి సంబంధించి విశాఖ ఎన్ఐఏ కోర్ట్ లో వాదనలు జరిగినట్టు తెలిసింది. సిరాజ్, సమీర్ కస్టడీ పిటిషన్ పై వాదనలు ముగించి తీర్పు రిజర్వ్ చేశారు. తీర్పు బుధవారం వెల్లడించే అవకాశం ఉంది కాగా వీర్ని కస్టడీలోకి ఇస్తారా? లేదా? అన్న తీర్పు పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సిరాజ్ , సమీర్ లను పోలీస్ కస్టడీలోకి ఇవ్వాలని సోమవారం సాయంత్రం విజయనగరం పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు.

# నేడు షర్మిల ఆమరణ దీక్ష



**విశాఖపట్నం, మే 20, మేజర్ న్యూస్ :** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి బుధవారం నుంచి ఆమరణ దీక్ష చేపట్టనున్నారు. అందుకు ఆమె బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి నేరుగా విశాఖకు రానున్నారు. ఈ మేరకు పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ రాజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా (తరువాయి 2వ పేజీలో)

# చోరీకి గురైన ఆభరణాలు, సెల్‌ఫోన్లు, వాహనాలు స్వాధీనం

## వివరాలను వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చి





**విశాఖపట్నం, మే 20, మేజర్ న్యూస్:** విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏప్రిల్ నెలలో జరిగిన అనేక దొంగతనాలు, రోబరీలకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి నియామకంమంగళవారం మీడియాకు వివరించారు. గడిచిన నెలలో 123 కేసులు నమోదు అయ్యాయని దోపిడీలు దొంగతనాలను పోలీసులు కమిషనరేట్ పరిధిలో ఉన్న పోలీస్ బృందాలు వాటిని చాకచక్యంగా చేదించారని చెప్పారు. ఈ దొంగతనాలకు పాల్పడిన 81 మందిని అరెస్టు చేసామని ఆయన వివరించారు. స్వాధీన పరుచుకున్న ఆస్తులు విలువ 45, 78,580 రూపాయలు అని ,అలాగే చోరీకి గురైన సెల్ఫోన్లను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ 54 లక్షల 75 వేల రూపాయలు ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు సీపీ తెలియజేశారు.

## డిప్యూటీ మేయర్‌కు ఎమ్మెల్యేలు గంటా, వంశీ అభినందనలు





**విశాఖపట్నం, మే 20, మేజర్ న్యూస్ :** డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. జనసేన తరఫున 62 వ వార్డు నుంచి గెలుపొందిన గోవిందరెడ్డి మంగళవారం కౌన్సిల్ హాల్లో జరిగిన ఓటింగ్ లో విజయం సాధించిన విషయం విదితమే. ఎన్నిక ప్రక్రియ పూర్తయిన తర్వాత తన వద్దకు వచ్చి కృతజ్ఞతలు చెప్పిన గోవిందరెడ్డికి ఈ సందర్భంగా గంటా శుభాభినందనలు తెలుపుతూ.. జీవీఎంసీ అభివృద్ధికి కృషి చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

**ఎమ్మెల్యే వంశీ శుభాకాంక్షలు**

జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవింద్ రాజు రెడ్డి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. జీవీఎంసీ కార్యాలయం వద్ద డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం మీడియా పాయింట్ లో ఆయన మాట్లాడుతూ ఇది జనసేన విజయం, కూటమి విజయం అన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా జనసేన కార్పొరేటర్ గా గెలిచిన దల్లి గోవింద్ రాజు రెడ్డి అధిష్టానం నిర్ణయించిందన్నారు.





**విశాఖలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన జ్ఞానాపురం బ్రిడ్జి**

(మొదటి పేజీ తరువాయి)

## ఉత్కంఠకు తెర

ప్రక్రియ సజావుగా ముగిసేలా బాధ్యత తీసుకున్నట్లు తెలుస్తోంది.

**13 నిమిషాల్లో పూర్తయిన ప్రక్రియ**

జీవీఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. ఈ ప్రత్యేక సమావేశానికి డిప్యూటీ పదవిని ఆశించిన టీడీపీ కార్పొరేటర్లు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. వారితో పాటు వారి వర్గానికి సంబంధించిన వారు ఎన్నికకు వచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. దీంతో రెండో రోజు కూడా కొంత టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే ఒకవైపు ఎమ్మెల్యేలు, మరోవైపు మేయర్ పీలా శ్రీనివాసరావు కార్పొరేటర్లను బుజ్జగించే ప్రయత్నాలు చేశారు. అప్పటికీ ఆశావహ కార్పొరేటర్లు జీవీఎంసీకే రాకుండా దుమ్మాకొట్టారు. దీంతో కోరానికి అవసరమైన 56 మందిని ఎలాగైనా సమావేశానికి రప్పించేందుకు ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నాలు చివరి నిమిషంలో ఫలించాయి. గంట ముందుగానే కార్పొరేటర్లను జీవీఎంసీ రప్పించారు. అక్కడ కౌన్సిల్ హాల్‌లోకి వెళ్లే ముందు మేయర్ పీలా శ్రీనివాసరావు స్వయంగా సభ్యుల సంఖ్యను లెక్కింపు లోపలికి పంపించారు. ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 59 మంది సమావేశానికి హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైన వెంటనే డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవిందరెడ్డి పేరును టీడీపీ ఎమ్మెల్యే గణబాబు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రెడ్డిలు ప్రతిపాదించారు. ఎన్నిక ప్రిసైడింగ్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఎన్నిక నిర్వహించగా.. 59 సభ్యులందరూ చేతులెత్తి ఓటు వేశారు. దీంతో ప్రిసైడింగ్ ఆఫీసర్ గోవిందరెడ్డిని డిప్యూటీ మేయర్‌గా ప్రకటించారు. వెంటనే ఆయన ప్రమాణ స్వీకారం కూడా చేశారు. కేవలం 13 నిమిషాల్లో మొత్తం ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. ఇదిలా ఉంటే రెండో రోజు జరిగిన ఎన్నికకు కూడా విశాఖ ఎంపీ శ్రీభరత్, అనకాపల్లి సీఎం రమేష్ హాజరుకాకపోవడం గమనార్హం.

**గంటా రూపే సపరేటు**

తొలి రోజు జరిగిన ఎన్నిక ప్రక్రియకు దుమ్మా కొట్టిన భీమిలి ఎమ్మెల్యే రెండో రోజు కూడా సమయానికి హాజరుకాలేదు. ఎన్నిక పూర్తయిన తరవాత నలుగురు కార్పొరేటర్లతో కలిసి కౌన్సిల్‌కు వచ్చారు. అప్పటికే ఎన్నిక తంతు ముగిసింది. కార్పొరేటర్లను బుజ్జగించే క్రమంలోనే జాప్యం జరిగిందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే గంటా కూడా డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత పేరును సిఫార్సు చేశారు. అయితే అనూహ్యంగా ఈ పదవిని జనసేనకు కట్టబెట్టడంతో గంటా వర్గం అసంతృప్తితో ఉందన్న వార్తలు వినిపించాయి. అయితే డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడడంపై టీడీపీ అధినాయకత్వం సీరియస్ అయింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎమ్మెల్యేలు సైతం రెండో రోజు మంగళవారం కార్పొరేటర్లకు సర్ది చెప్పి ఎన్నికకు హాజరయ్యేలా చేశారు. దీంతో ఎన్నిక ప్రక్రియ సజావుగా ముగిసింది. అనంతరం డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డిని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అభినందించారు.

## నేను చంద్రబాబు ప్రొడక్ట్

ప్రశంసించారు. అత్యధిక మెజారిటీ ఇచ్చిన భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అనంత పద్మనాభస్వామి ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం.. సింహాచలం దేవస్థానం నిర్మాణాల క్రమబద్ధీకరణ.. వంటి దీర్ఘకాలిక అంశాలను పరిష్కరిస్తానని తెలిపారు. అప్పులతో రాష్ట్రాన్ని అప్పజెప్పినప్పటికీ.. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేరుస్తూ వస్తున్నామని గంటా చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల భర్తీలో న్యాయం చేస్తామన్నారు. ఒక కార్యకర్తకు ఒక పదవి.. వంటి నిబంధనలను అనుసరించి ఎంపిక చేసిన కొత్త కమిటీలను తొందర్లోనే ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. రూ. 2 వేల పెన్షన్ ను రూ. 3 వేలు చేయడానికి వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల సుదీర్ఘ సమయాన్ని తీసుకుందని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3 వేల పెన్షన్ ను రూ. 4 వేలు చేసిందన్న విషయాన్ని గుర్తు పెట్టుకుని మాట్లాడాలని ఆ పార్టీ నాయకులకు సలహా ఇచ్చారు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ టీసీఎస్, గూగుల్, అదానీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థలను భీమిలి నియోజకవర్గానికి తీసుకు వస్తున్న ఐటీ శాఖ మంత్రి లోకేష్.. ఆ సంస్థల ఉద్యోగాల్లో స్థానిక యువతకు ప్రాధాన్యమిచ్చేలా చూడాలని కోరారు. యువత భవిష్యత్ కోసం నిరంతరం ఆలోచించే లోకేష్ నాయకత్వంలో పని చేయడం అదృష్టమన్నారు. పార్టీ పరిశీలకుడైన డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశానికి భీమిలి కంచుకోటని, లక్షకు పైగా సభ్యత్వాలు నమోదు చేయడమనేది సామాన్యమైన విషయం కాదన్నారు. 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పి.వి.నరసింహం, మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, గంటా అప్పలకొండ, లొడగల అప్పారావు, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, డి.ఎ.ఎన్.రాజు, కోరాడ రమణ, బి.ఆర్.బి. నాయుడు, జీవన్ కుమార్, గాడు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు షర్మిల ఆమరణ దీక్ష

స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లి అక్కడ ఆమరణ దీక్షలో పాల్గొంటారని వెల్లడించారు. ఇటీవల సంఘీభావం ప్రకటించేందుకు విశాఖ వచ్చిన ఆమె తొలగించిన ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేదంటే ఆమరణ దీక్ష చేస్తానని అల్టిమేటం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆమేరకు 21వ తేదీ నుంచి ఆమరణ దీక్షలో పాల్గొనేందుకు ఆమె సమాయత్తమయ్యారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు ప్రకటించాయి. విశాఖ డీసీసీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు కూడా ఏర్పాట్లు చేయడంలో తలమునకలయ్యారు.

# అధినేత్రిపై ధిక్కార స్వరం... దేనికి సంకేతం?

**కాంగ్రెస్‌లో మిన్నంటుతున్న అసమ్మతి**

**షర్మిల నేటి ఆమరణ దీక్షకు శ్రేణులు మద్దతు ఎంతవరకు?**

**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్**

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై పార్టీ శ్రేణుల ధిక్కారస్వరం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ నాయకులు షర్మిలకు వ్యతిరేకంగా సోమవారం ఆ పార్టీ నాయకురాలు కిల్లి కృపారాణిని కలిసి తమ అసంతృప్తిని వినతుల ద్వారా తెలిపిన సంగతి విదితమే. ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న ఈ కాంగ్రెస్ పార్టీ అధినేత పై ఇంత వ్యతిరేకత వ్యక్తం అవడానికి షర్మిలయే కారణమని పార్టీ శ్రేణులన్నీ ఆమెను వేలెత్తి చూపుతున్నాయి. షర్మిల స్వయంకృత అపరాధం వలన, ఏకపక్ష నిర్ణయాలు వలన పార్టీ పరిస్థితి నానాటికి దిగజారుతోందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ నాయకులను, శ్రేణులను షర్మిల కలుపుకొని వెళ్లడం లేదని, జిల్లాల పర్యటనకు వచ్చినప్పుడు స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వడం లేదని కార్యకర్తలు, నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పార్టీలో ఏం జరుగుతోంది?



క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణ ఎటువంటి చర్యలు తీసుకోవాలి, పార్టీ కోసం శ్రమించే వారిని గుర్తించి పదవులు కేటాయించాల్సిన అంశాలను షర్మిల పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయాలంటే ఆయా ప్రాంతాలలో పార్టీ శ్రేణుల పనితీరును షర్మిల ఎందుకు తెలుసుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. షర్మిల నిర్ణయాలు, వైఖరి వలన పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోందని చెప్తున్నారు కాంగ్రెస్ పార్టీ అవసాన దశలో ఉన్నప్పుడు, తిరిగి ఆ పార్టీని నిలబెట్టేందుకు ఆయా పార్టీల నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్కు మద్దతు తెలిపామని, అయితే షర్మిల తమ అభిప్రాయాలను, తమను పట్టించుకోవడంలేదని నాయకులు బహిరంగంగానే చెప్పుకొచ్చారు.

ఇది ఇలా ఉండగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి పూనుకున్న షర్మిల ముందుగా పార్టీ నాయకులతో, కార్యకర్తలతో చర్చించలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమయంలో బుధవారం వద్ద ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతున్న షర్మిలకు పార్టీ శ్రేణులు ఏ మేరకు సహకరిస్తాయి అన్నది వేచి చూడాలి.

కొసమెరుపు ఏంటంటే కాంగ్రెస్ పార్టీలో అసమ్మతిని వైసిపి ఎగదోస్తోంది అంటూ ప్రచారం కూడా జరుగుతోంది. ఏది ఏమైనా విశాఖ నుంచి ప్రారంభమైన ఈ అసమ్మతి సెగలను షర్మిల విశాఖ నుంచే తగ్గించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మికులకి చట్టం చేయాలని నిరసన: సీఐటీయూ




**అచ్చుతాపురం, మే 20, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో దేశవ్యాప్త కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న నిరసనలలో భాగంగా మంగళవారం అచ్చుతాపురం జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ నిరసన కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము ,మండల కన్వీనర్ కె. సోము నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారు, లేబర్ కోడ్స్ అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా భవిష్యత్తులో కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు, నూతన రోడ్డు రవాణా చట్టం రద్దు చేయాలని, ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని , ఎస్. ఈ. జెడ్, ఫార్మా పరిశ్రమలలో కార్మిక చట్టాలు అమలు చేయాలని ప్రమాదాల అరికట్టాలని ఎస్.ఈ. జెడ్, ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు భద్రతా పరికరాలు, కనీసవేతనం నెలకు 26,000 ఇవ్వాలని, పరిశ్రమలన్నిటిలోనూ భద్రత ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఆటో యూనియన్ నాయకులు కరి .నాయుడు ,తట్టా. రాజు, ముఠా ,ఎస్సి జెడ్ కార్మికులు పాల్గొన్నారు.

## డి పి ఆర్ వెల్లడించిన తర్వాతే సర్వే కు సహకరిస్తాం

**- తాశీల్దార్ కు తెలిపిన తోటకూర పాలెం గ్రామస్తులు**



**రావికమతం, మే 20, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర సుజల స్రవంతి బ్యాలెన్స్ రిజర్వాయర్ కు సంబంధించి డి పి ఆర్ ( డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ) వెల్లడించిన తర్వాతే సర్వే కు సహకరిస్తామని తోటకూర పాలెం గ్రామస్తులు తాసిల్దార్ వెంకటరమణ కు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సుజల స్రవంతి పథకం లో భాగంగా పెదపూడి బ్యాలెన్స్ రిజర్వాయర్ నిర్మాణంలో అవసరమైన ప్రభుత్వ భూములు సర్వే చేసేందుకు సోమవారం గ్రామానికి వచ్చిన వచ్చిన సర్వే సిబ్బందిని తోటకూరపాలెం గ్రామస్తులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీనిపై వివరణ ఇచ్చేందుకు తాసిల్దార్ మంగళవారం తోటకూరపాలెం వచ్చారు. సుజల స్రవంతి బ్యాలెన్స్ రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ గయాళ్లు, వాగులు, వంకలు మాత్రమే సర్వే చేయాలని కలెక్టర్ అదేశాలు జారీ చేశారన్నారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు సుజల స్రవంతి పథకానికి తాము వ్యతిరేకం కాదని ప్రాజెక్టు డి పి ఆర్ ముందుగా బహిరంగపరచాలని. భూములు కోల్పోయిన వారికి మంజూరు చేసే నష్టపరిహారం వివరాలు తెలియజేయాలనీ, ప్రత్యామ్నాయ ఉపాధి వివరాలు తెలపాలని రైతులు డిమాండ్ చేసేరు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు స్వయంగా వచ్చి ఇ విషయాలు తెలియపరచిన తరువాత సర్వే కు సహకరికస్తామని పలువురు రైతులు తహసీల్దార్ ప్రసంగానికి అడ్డుతగేలేరు. ఇదే విషయాన్ని కలెక్టర్ కు నివేదిక ద్వారా తెలియపరుస్తారని తాసిల్దార్ వెంకటరమణ గ్రామస్తులకు వివరించారు.

## దళితులపై పెరుగుతున్న దాడులు అరికట్టాలి

**- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి**

**- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్**



**దేవరాపల్లి, మే 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్ చేసింది. మండల కేంద్రం దేవరాపల్లిలోని రైవాడ అతిథి గృహం వద్ద మంగళవారం అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బీటెక్ చదువుతున్న విద్యార్థి పై దాడి చేయడమే కాకుండా తాళ్లతో కట్టేసి అతను మాత్రం అతనకే తాగించి దుర్మార్గంగా వ్యవహరించిన కుల దురహంకారులపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని నక్కపల్లి మండలం దొంకాడ లో ఎనిమిది మంది దళిత యువకుల్ని చోరీకి పాల్పడ్డారన్న నెపంతో విచక్షణారహితంగా కొట్టి కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న దళితులపై దాడులు పరంపర కొనసాగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క వివక్ష లేదని చెప్పిన నాయకుల నియోజకవర్గంలోనే మరొకపక్క దళితుల్ని గ్రామ బహిష్కరణలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఘటనలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా సంఘాలు, దళిత ఐక్య ఉద్యమాలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు కార్లి సాయి సుందరరావు, పతివాడ నాగభూషణం, సబ్బవరపు మాలిబాబు, మచ్చ రామారావు, కన్నాబత్తుల రాజు, పల్లా సంతోష్, మచ్చ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడు కార్యక్రమంలో షంషాలపై తీర్మానం



**అచ్చుతాపురం, మే 20, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి పట్టణంలో గల గుర్రప్ప కళ్యాణమండపం నందు ఎలమంచి నియోజకవర్గ మినీ మహానాడు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ మినీ మహానాడులో ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై తీర్మానాలు చేసి తెలుగుదేశం పార్టీ అధిష్టానంకు పంపడం జరిగింది. తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేయడం కోసం కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని నీ మినీ మహానాడు సందర్భంగా నేతలు అంతా ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## జగన్ విధానాలతో వైకాపా ఖాళీ



**అచ్యుతాపురం, మే 20, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురంలో .మండలంలో ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే గారు నివాసం వద్ద కార్యాలయం జనసేన పార్టీలోకి. వయసు సర్పంచ్ పి సత్తిబాబు బి.శివ అప్పారావు ఆధ్వర్యంలో అచ్చుతాపురం. ఆవరాజ్యం పంచాయితీ జె పి అగ్రహారం బ్రాకెట్లో పిల్లోడు పాలెం గ్రామానికి వైకాపా చెందిన సత్తిబాబు పి.శివ అప్పారావు అప్పలరాజు బి. రాజు మ్ అప్పలరాజు న్.సత్తిబాబు, బి అప్పలరాజు, టి. రాజేష్, పి నవీన్, పి. అప్పలరాజు, పి. కోటేశ్వరరావు, ఎన్. సురేష్, పి. రాము, బి అప్పారావు, 80మంది నాయకులు జన సేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దెబ్బతీసినా జగన్, వైకాపా నాయకుల మాటతీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీకావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బి. రామదాసు చిన్నారావు. జనసేన టిడిపి బిజెపి నాయకులు తదురులు పాల్గొన్నారు...

## వాడ్రాపల్లిలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం




**మునగపాక, మే 20, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో విశాఖపట్నం వారి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో, అనకాపల్లి జిల్లా అంతర్వ సంస్థ, నటరాజ కంటి ఆప్టికల్స్, వారికి సౌజన్యంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు, సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించి, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను పలు సంస్థలు, ఆదాయం లేకుండా లేకుండా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు, సుమారు 80 మంది రోగులం పరీక్షించి కంటి ఆపరేషన్లకు బస్సులో తీసుకువెళ్లారు, ఈ కార్యక్రమంలో పెతకం శెట్టి రామ జోగినాయుడు, బొడ్డు సత్యనారాయణ, పెతకం శెట్టి మ్యాంగో లీలా భాస్కర్, డీలర్ మల్ల అప్పల నాయుడు, నటరాజ ఆప్టికల్స్ ప్రోప్రైటర్ పూసర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతి యువకులకు ఉచిత శిక్షణ

**నర్సీపట్నం, మే 20, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్.సి కార్పొరేషన్ ద్వారా డి ఆర్ డి ఎ. సీడప్ అద్వర్యలో ఎస్.సి యువతి యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు లెదర్ యాక్సెసరీస్ కొరకు శిక్షణ ఇస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం సత్య పద్మ తెలిపారు. యువతి యువకులు వయస్సు 18 సం నుండి 35 సం వయసు కలిగి ఉన్న వారు అర్హత కలవారిని తెలిపారు. ఈ శిక్షణ 76 రోజులు స్టిచింగ్ ఆపరేటర్, యం స్ ఆఫీస్, కట్టర్ ఫుట్వేర్, స్పోకెన్ ఇంగ్లీస్ ట్రైనింగ్ ఇవ్వబడును అని అనకాపల్లి జిల్లా కార్య నిర్వాహక సంచాలకులు, ఎం.సత్య పద్మ తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ కింది నంబర్లలో సంప్రదించాలని కోరారు. నర్సీపట్నం సెంటర్లో ఫ్రీ భోజనం మరియు వసతి గృహ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.

**అడ్రస్.** ఎస్సార్ స్కేర్ వై జంక్షన్ వద్ద ఋషి వ్యాలీ స్కూలు దగ్గర్లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, నర్సీపట్నం కాంటాక్ట్ నెంబర్. 7901463333, 9949322396.

## పంట ఫల సాయ వేలం పాటకు విశేష ఆదరణ



లవుండలంలోని పెదబత్తి వలస లో ఉన్న ప్రభుత్వ భూమి పంట ఫల సాయంకు వేలం పాటను తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గోవింద మంగళవారం నిర్వహించారు. 28.15 ఎకరాల పంట పలక్షాయంను వేలంపాట నిర్వహించగా రూ. 1.71 లక్షలకు పల్లా సింహాచలం కైవసం చేసుకున్నారు. వేలంపాట ఆద్యంతం కనిగిరి శ్రీనివాసరావు, పల్లా సింహాచలం మధ్య కోట పోటీగా ముందుకు సాగింది. ఈ పోటీలో శ్రీనివాసరావు రూ. 1.70 లక్షలకు పాడి ఆగిపోవటంతో సింహాచలం రూ. 1.71 లక్షలకు పాడడంతో పంటపల సాయాన్ని కైవసం చేసుకున్నారు. పాడిన మొత్తం సొమ్మును వారం రోజుల్లో చెల్లించాలని తహసిల్దార్ పాతదారుడు సింహాచలం కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు తల్లి గౌతమ్ రెడ్డి, బత్తివలస సర్పంచ్ వెంకటాపురం,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జీవో నెం.4ని వెనక్కి తీసుకోవాలని వీఆర్వోల వినతి



**నెల్లిమర్ల, మే 20, మేజర్ న్యూస్:**ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబరు 4ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారులు డిమాండ్ చేశారు. ఈమేరకు తహశీల్దార్ డివి రవిశంకర్ కి మంగళవారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వం జారీచేసిన జీఓ నెంబరు 4ని విడుదల చేసి కొన్ని మార్గదర్శికాలు ఇచ్చిందని చెప్పారు. జనాభా ప్రాతిపదికన క్లస్టర్ విధానం తీసుకొచ్చి రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ గా విభించారని వివరించారు. క్లస్టర్ కి ఒక విఆర్ఓ, ఒక సర్వేయర్ ని కేటాయించడం వల్ల, రాష్ట్రంలో 7500 మంది విఆర్ఓలను ఏ సచివాలయానికి కేటాయించలేదని చెప్పారు. సచివాలయాలకు కేటాయించని విఆర్ఓలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తాము క్లస్టర్ విధానంలోని లోపాలను మండల స్థాయి అధికారి నుంచి రాష్ట్ర స్థాయి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్లస్టర్ విధానంతో విఆర్ఓలకు పనిఒత్తిడి పెరిగి అనారోగ్యం పాలవుతారని చెప్పారు. తక్షణమే జీఓ నెంబరు 4ని వెనక్కి తీసుకుని ఒక సచివాలయానికి ఒక విఆర్ఓను కేటాయించాలని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో విఆర్ఓలు వెంకటలక్ష్మి, సత్యవతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎండీయు వ్యవస్థ రద్దుపై హర్షం



**రామభద్రపురం, మే 20, మేజర్ న్యూస్:** మేజర్ న్యూస్ ఎండియు వ్యవస్థను రద్దు చేస్తూ పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు చిక్కాపు రామారావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక అయ్యప్ప ఆలయం వద్ద ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచకాల్లో డీలర్ల వ్యవస్థను నిర్వీర్యం చేసి ఎం డిఎం వ్యవస్థను ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంటింటికి రేషన్ సరుకులు అందజేస్తారని ప్రవేశపెట్టిన ఈ పథకం ఆదిలోనే అబాసుపాలయ్యిందని ఎద్దేవా చేశారు. దీనివల్ల ఏ ఒక్కరికీ ప్రయోజనం కలగలేదని తీరా ఆ వాహనం కోసం ఎదురుతెన్నులు చూసే పరిస్థితి దాపురించిందని అన్నారు. పౌరసరఫరాల శాఖా మంత్రికి తాము ఇచ్చిన వినతి పత్రం సత్ఫలితాలు ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు సానుకూలంగా స్పందించి న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,సంబధిత శాఖ మంత్రి మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాళీ ప్రదేశంలో చెత్తలు వేస్తే చర్యలు



**బొబ్బిలి,మే 20: మేజర్ న్యూస్:** ఖాలీ ప్రదేశం లో చెత్తలు వేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి హెచ్చరించారు. ఈ మేరకు కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో బలిజిపేట రోడ్డు, నాగాసపు వీధి, పాకి వీధి మరియు కోరాడ వీధి కల్లాల ఏరియాలో పర్యటించారు. అనంతరం బలిజిపేట రోడ్డు మరియు నాగాశపు వీధి ఏరియాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించి ఖాళీ స్థలంలో చెత్తలు లేకుండా చూడాలని, కాలువలలో సిల్టు తొలగించాలని ఆదేశించారు. కోరాడ వీధి ఏరియాలో కాలువలు యొక్క ఎండింగ్ పాయింట్లను పరిశీలించి వాటిలో ఉన్న సిల్టు తొలగించి నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు



**బొబ్బిలి, మే 20, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు, మున్సిపల్ నూతన చైర్మన్ రాంబార్కి శరత్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా బొబ్బిలి నందమూరి యువసేన ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పుట్టినరోజు వారోత్సవాలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. బొబ్బిలి గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు రోగులకు పళ్ళు పాలు రొట్టె పంచడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బొబ్బిలి నందమూరి యువసేన సభ్యులు పితాని శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, పెరుమాళ్ల సత్యనారాయణ. చంటి. దామోదర్ శేషు తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### మినీ మహానాడులో ఎమ్మెల్యే కోళ్ల





**లక్కవరపుకోట, మే 20, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ సంఘం గోవింద నాగమణికి చెందిన శ్రీ బాలాజీ అపార్ట్మెంట్లో మంగళవారం ఎమ్మెల్యే కాలనీ లలిత కుమారి అధ్యక్షతన మినీ మహానాడు నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గము చెందిన ముఖ్య నాయకులు అయినటువంటి గొప్ప కృష్ణ ఇందుకురి సుధారాణి అన్ని మండలాలు ఎంపీపీలు మాజీ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లలిత కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చాక ఎస్కోర్ట్ నియోజకవర్గంలో ఇప్పటివరకు అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని 125 కోట్లు ఖర్చు చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు అధికారంలోకి వచ్చి 11 నెల కాలంలోనే ఇంత అభివృద్ధి సాధిస్తే రానున్న కాలంలో మరింత అభివృద్ధిని సాధించి దిశగా కూట మీ నాయకులుకార్యకర్తల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని ఆమె అన్నారు సంక్షేమ పాలన ఒక టీడీపీతో సాధ్యమని కూటమీ ప్రభుత్వం లో జనసేన టీడీపీ బీజేపీ నాయకులు అధికారం కంటే రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు మార్కెట్ కమిటీ జిల్లా అధ్యక్షులు గొంప కృష్ణ మాట్లాడుతూ ప్రజలు మనలను నమ్మి ఓట్లు వేసినందుకు వారి నమ్మకం వమ్ముకాకుండా సంక్షేమ పాలన అందించాలని అందరి ఆశయం అదే కావాలని సూచించారు కడప కేంద్రం గా జరిగే మహానాడుకు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల రాంప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : ఎంపీడీవో



**బాడంగి, మే 20, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చేనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మే 21 నుండి నెల రోజుల పాటు మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల స్థాయి యోగా కమిటీ చైర్మన్ అయిన ఎంపీడీవో ఎస్. రామక్రిష్ణ అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తహసీల్దార్, ఎంఈఓ, ఏపీఓ, ఏపీఎం, వ్యవసాయ అధికారి, మెడికల్ అధికారులు, ఇంజినీరింగ్ శాఖలు తదితర అన్ని విభాగాలు సభ్యులుగా ఉంటారు. మండల యోగా టీచర్ ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక టీఓటిని ఎంపిక చేసి వారికి శిక్షణ ఇస్తారు. అని ఆయన అన్నారు వారు తిరిగి గ్రామస్థాయిలో యోగా శిక్షణ చేపడతారు. జూన్ 5నుంచి7: స్వయం సహాయక సమితుల సభ్యులకు జూన్ 9 నుండి 11,రైతులకు,జూన్ 11నుంచి15, ఇతరులకి జూన్ 16ఫ్యామిలీ యోగా,జూన్ 17 సీనియర్ సిటిజన్లకు, జూన్ 18నుండి19 వరకు అందరికీ ట్రైనింగ్జూన్ 20 పోటీలుజూన్ 21,యోగా దినోత్సవం అంతిమంగా పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్ లు కూడా ప్రదానం చేయబడతాయి. గ్రామ పంచాయతీ స్థాయిలోనూ ఇదే శ్రేణిలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు ప్రజలంతా చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు




# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

## – జిల్లాలో మైనింగ్ పై ఎప్పటికప్పుడు తనిఖీలు జరపాలి

## – జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ సమగ్ర సమీక్ష

శ్రీకాకుళం, మే 20, మేజర్ న్యూస్: “ఐవిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రజలకు నేరుగా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ప్రభుత్వ సేవలపై ప్రజలు ఇచ్చే సమాధానం ప్రాతినిధ్యం కలిగి ఉంటుంది. అందుకే ప్రతి శాఖ బాధ్యతతో స్పందించాలి,” అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అభివృద్ధిపై ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి విస్తృత సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్, ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖలతోపాటు మైనింగ్, పీఎం సూర్య ఘర్, ప్రధానంగా రీ సర్వే, కోర్టు కేసులు, అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



**343 ఫిర్యాదులు గడువు మించాయి.** జిల్లాలో ఇప్పటివరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 61,048 ప్రజా ఫిర్యాదులు నమోదుకాగా, వాటిలో 343 ఫిర్యాదులు గడువు మించాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల్లో పెండింగ్ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

**ఎన్నార్ఈజీఎస్ పనుల్లో అసమానతలు.** మండలాలవారీగా పనుల పురోగతిలో తేడాలు కనిపిస్తున్నాయని, కొన్ని మండలాల్లో 90 శాతం పనులు పూర్తవుతుండగా మరికొన్నింటిలో 50 శాతం కూడా చేరలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్నది వర్షాకాలం కాబట్టి వెంటనే నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులను డ్వామా అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

**రెవెన్యూ అంశాలపై సమీక్ష.** 22(ఎ) రికార్డుల స్వచ్ఛీకరణ, వివిధ శాఖలతో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల స్థితిగతులు, ముఖ్యంగా వంశధార నదిపై హై లెవల్ బ్రిడ్జి నువ్వలరేవు-మచినీలపేట రహదారి నిర్మాణాలకు సంబంధించిన అడ్డంకులపై చర్చించారు. నువ్వలరేవు ప్రజలు ఎక్కువ పరిహారం కోరుతుండటంతో, పలాస ఆర్డీఓ, వజ్రపుకొత్తూరు తహసీల్దార్, శ్రీకాకుళం ఎస్.ఇ (ఆర్ బి) సంయుక్త సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా, లావేరు, ఎచ్చెర్ల మండలాల్లో యూనివర్సిటీ స్థాపనకు 30-40 ఎకరాలు, హైడ్రో కార్బన్ కంపెనీ స్థాపనకు 2000 ఎకరాల భూమిని గుర్తించాలని, అలాగే ఏపీఐఐసీ భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**మైనింగ్‌పై కలెక్టర్ ఆగ్రహం.** అక్రమ ఇసుక రవాణా, నియంత్రణలేని గ్రానైట్ తవ్వకాలపై కలెక్టర్ స్పందించారు. జిల్లా మైనింగ్ శాఖ కలిసివచ్చి అక్రమ మైనింగ్‌ను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డివిజనల్ మైనింగ్ కార్యాలయం, జిల్లా మైనింగ్ కార్యాలయం మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లాలోని అన్ని గ్రానైట్ క్వారీల తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య, శానిటేషన్, పథకాలు కాలానుగుణ వ్యాధుల నివారణ, నీటి నమూనాల పరిశీలనపై వైద్య శాఖను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకంలో బ్యాంకులు, కాంట్రాక్టర్ల వద్ద ఉన్న పెండింగ్‌లను తొలగించాలన్నారు. ఐసిడిఎస్ పథకంలో నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేయాలి అన్నారు.

**యోగా దినోత్సవానికి సిద్ధంగా ఉండాలి.** జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఆయుష్ శాఖ, అరసవల్లి ఎండోమెంట్ అధికారి సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో ఉప కలెక్టర్ పద్మావతి, డీఆర్వో వెంకటేశ్వరరావు, డీపీఓ భారతి సౌజన్య, సీపీవో ప్రసన్న లక్ష్మి, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలు

**: మాజీ మంత్రి గౌతు శివాజీ**



**పలాస, మే 20, మేజర్‌న్యూస్:** ఏ పార్టీకి అయినా కార్యకర్తలే ఆ పార్టీకి వెన్నెముక లాంటి వారని మాజీ మంత్రి,పలాస నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ సుందర శివాజీ పేర్కొన్నారు.పలాసలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పలాస అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు దివంగత నేత ఎన్ టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని,ఈ పార్టీలో కార్యకర్తలే అధినేతలని,కష్టపడిన వారికే పదవులతో కూడిన గౌరవం లభిస్తుందని,ప్రతి ఒక్కరు గుర్తెరిగి క్రమశిక్షణతో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పలాస నియోజకవర్గ ఇన్చార్జి చౌదరి బాబ్జి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచేలా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు వ్యవహరించాలన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. సర్పంచ్,ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలంతా కలిసికట్టుగా ముందుకు నడవాలన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలన్నారు. పనిచేసే కార్యకర్తకు తెలుగుదేశంలో పార్టీలో మంచి గుర్తింపు లభిస్తుందనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తెరగాలని కోరారు.తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం కొద్ది నెలల్లోనే రాష్ట్రంలో అఖండ విజయం సాధించిందని,ప్రస్తుతం ఏ పార్టీకి లేనంతగా కార్యకర్తలు ఉన్నారని,ప్రపంచస్థాయిలో మంచి ఘనకీర్తి సాధించిందని అన్నారు.తెలుగు ప్రజలు ఉన్నంత వరకూ ఎన్ టి రామారావు ఉంటారని, అటువంటి పార్టీలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నుంచి అనేక సంస్కరణలు జరిగాయని,కిలో రూ.2 బియ్యం,కూడు,గూడు.గుడ్డ అన్ని వర్గాల ప్రజలకు దక్కిందన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిసాధిస్తోందన్నారు. రాజధాని అమరావతి పూర్తయితే ప్రపంచస్థాయిలో గర్వించదగిన రాష్ట్రంగా మారడం ఖాయమన్నారు. కష్టకాలంలో కూడా వెన్నంటే ఉన్న కార్యకర్తల రుణాన్ని తీర్చుకుంటామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తు నియోజకవర్గంను ప్రథమ స్థానంలో ఉంచుదామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు సాగునీరు అందిం చడానికి ఎమ్మెల్యే శిరీష చేస్తున్న కృషికి ఆయన అభినందించారు.గత వైకాపా ప్రభుత్వం



ప్రజలకు హింసించడం తప్పా ప్రజలకు ఏమీ చేయలేకపోయిందని దుయ్యబట్టారు.కార్యకర్తలకు వెన్నంటే ఉన్న ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ యేనని,ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు,సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.కార్యక్రమంలో పీరుకట్ల విఠల్ రావు,సూరాడ మోహనరావు,బడ్డ నాగరాజు,లొడగల కామేశ్వరరావు,గాలి కృష్ణారావు,శాసనపురి మురళీకృష్ణ,ఎం.నరేంద్ర కుమార్ (చిన్ని),యవ్వారి మోహనరావు,డిక్కల ఆనంద్,తమ్మినాన గంగారామ్,దడియాల నర్సింహులు తోపాటు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేద్దాం

**-ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, మే 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అధ్యక్షతన నియోజకవర్గ మహానాడు మంగళవారం నిర్వహించారు. పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు , మాజీ కేంద్రమంత్రి కింజరాపు యర్రం నాయుడు విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించి,ఇటీవలే కాలంలో మరణించి పార్టీ నాయకులకు సంతాపం తెలియజేశారు. పార్టీ నియోజకవర్గ అభివృద్ధి -సంక్షేమ కార్యక్రమలపై చర్చించి 8అంశాలను తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎన్టీఆర్ మహనీయులని ఆయన తెలుగు ప్రజల అభివృద్ధికి, ఎదుగుదలకు అనునిత్యం, పోరాటం చేసి తెలుగువారికీ సత్తను ప్రపంచనికి పరిచయం చేశారు అని,ప్రతి ఒక్కరు కూడా పార్టీ విధానాలు పాటిస్తూ పార్టీ అభివృద్ధికి సహకరించాలి అని అన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ రాష్ట్ర -పార్లమెంట్ -నియోజకవర్గ-మండల-గ్రామ-కమిటీ నాయకులు, మహిళకమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్

**: ఎమ్మెల్యే శంకర్**



**శ్రీకాకుళం, మే 20, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ, నందమూరి తారక రామారావు జన్మదిన పురస్కరించుకొని శ్రీకాకుళం రూరల్ మండలం కొత్తపేటలో ఎన్టీఆర్ అభిమానుల మధ్య శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య జన్మదిన వేడుక జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి రామారావు తెలుగు వారికి ఆశా దీపమని, తెలుగువారి ఆత్మగౌరవం, ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన, గొప్ప నేతని అన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తిని మనము గౌరవించుకోవడం ఆయన జన్మదిన తెలుగువారి జన్మదినంగా ప్రజలు గుర్తిస్తున్నారని ఇది మన అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విషనరీ ఇండియన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ సూర్యప్రకాష్



**గరుగుబిల్లి,మే 20,మేజర్ న్యూస్:** అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రముఖ కార్డియాలజిస్ట్ గా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కేంద్ర ప్రసార భారతి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గడిచిన రెండు రోజుల క్రితం ఢిల్లీలో నిర్వ హించిన అవార్డుల ప్రధానోత్సవంలో విషనరీ ఇండియన్స్ అవార్డును అందుకున్నారు.విభిన్న రంగాలలో చక్కని ప్రతిభ కనబరిచిన వారిని గుర్తిస్తూ కేంద్ర ప్రసార భారతి మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో విషనరీ ఇండి యన్స్ అవార్డులను అందజేస్తోంది. ఈమేరకు హైదరాబాద్ కేర్ హాస్ప టల్ లో ప్రముఖ కార్డియాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు విషనరీ ఇండియన్స్ అవార్డును అందజేయడం జరిగింది. గడిచిన రెండు రోజుల క్రితం ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్స వంలో భాగంగా కేంద్ర ప్రసార భారతి ఆధ్వర్యంలో డాక్టర్ సూర్య ప్రకాష్ కు ఈఅవార్డును అందజేశారు.విషనరీ ఇండియన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ స్వగ్రామ ము మండల పరిధిలోని రావుపల్లి గ్రామం.అయితే ప్రముఖ కార్డియాల జిస్ట్ గా అటు తెలంగాణ,ఇటు ఆంధ్ర ప్రదేశ్ లో ప్రముఖ కార్డియాలజిస్ట్ గా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ సూర్య ప్రకాష్ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల కు చక్కని వైద్యం అందించాలని సదుద్దేశంతో ప్రత్యేక వైద్య శిబిరాల ను ఏర్పాటు చేసి వందలాది మందికి వైద్య సేవలందించి ప్రజల మన్ననల ను అందుకున్నారు.డాక్టర్ సూర్య ప్రకాష్ విషనరీ ఇండియన్స్ అవార్డు ను అందుకోవడం పట్ల ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు,రావు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణమ్మ,తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వైసీపీ తూర్పు ఇన్‌ఛార్జిగా మొల్లి అప్పారావు



**విశాఖపట్నం, మే 20, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా మొల్లి అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 30 ఏళ్ల సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అప్పారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వీర విధేయతతో పని చేస్తుంటారు. ఆయన ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా దాన్ని విజయవంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తారనే గుర్తింపు పార్టీలో ఉంది. ఈ నియోజక ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించిన వంశీకృష్ణ, అక్కరమాని విజయ నిర్మల, ఎంవీవీ సత్యన్నారాయణలతో కలసి కార్యక్రమాలు విజయవంతం చేయడంలో మొల్లి అప్పారావు సేవలు ప్రత్యేకమైనవిగా పార్టీ కొనియాడిరది. టీడీపీ పార్టీకి చెందిన మొల్లి అప్పారావు కుటుంబం 2011లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో దాదాపు 5 వేల మందికి పైగా ప్రజలతో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచీ పార్టీకి అంకితభావంతో సేవలందించడంతో 2023లో ఈస్టు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకునిగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శిగా సేవలందించారు. ఆయన భార్య మొల్లి లక్ష్మి రెండు దఫాలు జీవీఎంసీ కార్పోరేటర్‌గా పని చేశారు. తాజాగా ఈస్టు పరిశీలకునిగా నియమితులు కావడంతో నగరంలోని వైసీపీ నేతలు అభినందనలు చెబుతున్నారు.

# విజయనగరం కార్పొరేషన్‌లో ప్రజల ప్రశ్నలపై సమాధానముండదు





**విజయనగరం కార్పొరేషన్ , మే20 , మేజర్ న్యూస్ :** కార్పొరేషన్ తీరే అంత అనుకుంటా. ప్రజలకు జవాబు దారి తనం అంటే అసలు పడదనుకుంటా. నచ్చింది చేస్తాం నచ్చినట్లు చేస్తాం నచ్చితే ఉండండి లేదంటే పొండి అన్న చందంగానే ఉంటుంది కార్పొరేషన్ తీరు. అది కార్పొరేషన్ అధికారులు కావచ్చు సిబ్బంది కావచ్చు అదేంటో అందరూ ఒకేలా వ్యవహరిస్తారు. ప్రజలు అడిగే ప్రశ్నకు సూటిగా సమాధానం అయితే చెప్పరు. ఇలాంటిదే విజయనగరానికి చెందిన ఒక పౌరుడికి అనుభవం ఎదురయింది. విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం వచ్చిందంటే ఊరంతా పండగే. ఈ సందర్భంలోనే కోట వర కు జరిగే సినిమానోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులను నియంత్రించే ఉద్దేశ్యంతో బాడికేడ్లు నిర్మిస్తారు. ఇందుకోసం జీయర్ కాంప్లెక్స్ దగ్గర గుంచి వెళ్లే మార్గంలో సత్య లాడ్జి వెళ్లే మార్గంలో రోడ్డుపై గోతులు తీస్తారు. సిరీమానోత్సవం అయిపోయిన తర్వాత ఆ గోతులను అలాగే ఉంచుతారు. వాటిని ఎప్పటిలాగే పూడ్చరు. దీంతో ఆ రహదారి వెంట వెళ్లే వాహనాలకు, పాదచారులకు ఆ గుంతలు ప్రాణాంతకంగా కూడా మారుతుంటాయి. ఇదే విషయాన్ని గమనించిన విజయనగర లోని పీఎస్ఆర్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు అనే ఒక పౌరుడు ఏదో రకంగా కార్పొరేషన్ అధికారులు దృష్టికి సమస్య తీసుకుని రావాలని ప్రయత్నించారు. ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడానికి కోట వద్ద రోడ్డుపై కార్పొరేషన్ అధికారులు సభాస్థలిని ఏర్పాటు చేశారు. ఆరోజు ఉదయాన్నే కూరగాయల నిమిత్తం వచ్చిన శ్రీనివాస్ రావు అక్కడ ఉన్న కార్పొరేషన్ అధికారులను చూసి సంతోషించారు.

అక్కడున్న సిబ్బందిని అడిగి, కమిషనర్‌గా ఎక్కడ వున్నారో తెలుసుకుని ఆయన వద్దకు నేరుగా వెళ్లారు. గుంతల సమస్యని ఆయనకు వివరించారు. ప్రతి ఏడాది ఇదో సమస్యగా మారిందని, కనీసం ఇప్పుడైనా గుంతల్ని పూర్తి చేయాలని కోరారు. అంతా విన్న కమిషనర్ యధావిధిగా తన సహజ ధోరణిలో మాకు సంబంధం లేదు. రోడ్లు భవనాల శాఖ వారిని సంప్రదించాలని చెప్పేసి తప్పుకున్నారు. పాపం ఆ శ్రీనివాసరావుకి ఏం చేయాలో తెలియక బుర్ర గోక్కుంటూ మౌనంగా పక్కకి వచ్చేసారు. నగరం పరిధిలో రహదారులు కార్పొరేషన్ పరిధిలోనే ఉంటాయి. రహదారుల బాగోగులను కార్పొరేషన్ చూసుకోవాలి. అటువంటిది రోడ్లు భవనాల శాఖ అధికారులు దృష్టిలో పెట్టాలని తనకు ఎందుకు చెప్పారో ఆ శ్రీనివాసరావుకి ఏ మాత్రం అర్థం కాలేదు. ఒకవేళ రహదారి రోడ్లు భవనాల శాఖ పరిధిలోకి వస్తుందేమో అనుకున్నా అదేమీ కాదని స్పష్టంగా తెలిసింది. మరో మాట లేకుండా కార్పొరేషన్ అంతే మనం ఏం చేయలేం అని అక్కడ నుండి వెళ్లిపోయారు. శ్రీనివాసరావు కి మరో గత్యంతరం లేకపోయింది. కోట ప్రాంతంలో ఈ మూడు రహదారుల వెంట ఎవరు వెళ్లిన ఆ గుంతలు ఇప్పటికీ కనిపిస్తాయి. సంవత్సరాలు గడిచిన అవి అలాగే ఉంటాయి. ఏడాది అక్టోబర్లో మళ్ళీ అమ్మవారి సంబరాలు జరుగుతాయి. బహుశా ఇహ అంతేనేమో!.... దటీజ్ కార్పొరేషన్..!!

## చిట్టివలస రైతుబజార్ ప్రారంభించిన గంటా



**భీమిలి, మే20, మేజర్ న్యూస్:** చిట్టివలసలో రూ. 78 లక్షలతో నిర్మించిన రైతు బజార్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. 32 రైతు స్టాల్స్.. 5 కమర్షియల్ షాపులు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ తాజా కూరగాయలు రైతుబజార్ లో అందుబాటులో ఉంచాలని రైతులకు, అధికారులకు సూచించారు. రైతుబజార్ లో పార్కింగ్, టాయ్ లెట్ల సౌకర్యాలను పరిశీలించారు. ఎప్పటి నుంచో కోరుకుంటున్న రైతుబజార్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, పిట్టా సురేష్, తమ్మిన సూరిబాబు, పరిమి భువనేశ్వరి, గరే సదానంద, మార్కెటింగ్ శాఖ ఏడీ యాసిన్, ఎమ్మార్వో కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు పట్ల లింగ విచక్షణ వద్దు



**బొబ్బిలి, మే 20: మేజర్ న్యూస్:** ఆడపిల్లలు పట్ల లింగ వివక్షణ, అసమానతలు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని ఐసిడిఎస్ పీఓ జాగాన విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కిషోరి వికాసం ప్రోగ్రామ్ అన్ని సచివాలయం పరిధిలో నిర్వహించారు. అందులో భాగంగా 6 వ సెషన్ లో ఆడపిల్లలు పట్ల లింగ వివక్ష మరియు అసమానతలు పై మీటింగ్ పెట్టి వీడియో ద్వారా వినిపించడం జరిగినది. ఈమేరకు కృష్ణాపురం లో సెక్టార్ సూపర్ వైజర్ ఎన్. ప్రభావతి. మహిళా పోలీస్. ఆశ. అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

## ట్రాన్స్ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్‌పై మేయర్ పీలా సమీక్ష



**గరుగుబిల్లి, మే20, మేజర్ న్యూస్:** నగరంలో విపత్తులు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్ట నివారణకు ఎలా చర్యలు చేపట్టాలనే అంశంపై యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ ), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ మరియు ది ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇనిస్ట్యూట్ ప్రతినిధులు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు వివరించారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో UNU, NIUA, TERI ప్రతినిధులు మేయర్ ను కలసి ట్రాన్స్ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ ఆవశ్యకతపై విషయాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ వలన విశాఖ నగరానికి ప్రజలకు కలిగే ప్రయోజనం పై బృందం సభ్యులతో చర్చించామని, ఈ ప్రాజెక్టు ద్వారా అర్బన్ లివింగ్ ల్యాబ్ ఫ్లాట్ ఫార్మ్ ను ఆవిష్కరించి తద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను అలాగే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం వాతావరణంలో వచ్చిన మార్పులు వలన కలిగిన విపత్తులు, వడగాలులు, వరదలు మొదలైనవి సంభవించినప్పుడు ప్రజల సహకారంతో నష్ట నివారణ ఎలా తగ్గించుకోవచ్చును అనే అంశంపై వివరంగా బృందం సభ్యులు వివరించారని తెలిపారు. దీనిపై పూర్తిగా చర్చించి ఏ విధంగా తదుపరి ప్రణాళికలు చేపట్టాలో మేయర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో క్లైమేట్ సెల్ ఎస్ అర్ యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి: సీఐటీయు



**పాలకొండ, మే 20, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో దేశవ్యాప్త కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న నిరసనలలో భాగంగా మంగళవారం పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దుర్గ గుడి సెంటర్ వరకు భారీ ర్యాలీ, మానవహారం .నిరసన చేపట్టారు!..... ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొస్తున్నారు.లేబర్ కోడ్ లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు. ఆ సమ్మె జయప్రదానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి . కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. బ్యాంకులు ఇన్సూరెన్స్ ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలి. అసంఘటిత రంగ కార్మికులైన ఆటో,ముఠా, బిల్డింగ్, తోపుడు బండ్ల కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ఐ తో కూడిన సమగ్ర చట్టం చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే భర్తీ చేయాలి. ఆశా, అంగన్వాడి ,మధ్యాహ్నం భోజన పథకం, శానిటేషన్ వర్కర్స్ ,వివో ఏ, వి ఆర్ ఎ ,ఆర్ పి లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అప్కాసను కొనసాగించాలి. మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలి.

ఫీల్డ్ అసిస్టెంట్స్ 104, 108, 102 మెడికల్ అండ్ హెల్త్ సమస్యలను పరిష్కరించాలి. ఇపీ ఎస్ 95 కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలి. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి. పార్లమెంటులో మద్దతు ధరల చట్టం చేయాలి. ఉపాధి పనులు 200 రోజులు 600 రూపాయలు కూలి ఇవ్వాలని,పట్టణాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం కాంతారావు ,అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బి అమరవేణి, బి పార్వతి ,ఏ దర్మమ్మి, ఆర్ భవాని వై మనీ మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం స్కూల్ శానిటేషన్ నాయకులు ఎన్ రో య్ భారీ, బి సునీత, పి రమాదేవి, డి చామంతి ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు కే గౌరీశ్వరి .ఆశ వర్కర్ నాయకులు శారద, శాంతి ,మహేశ్వరి ,లక్ష్మి. రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గేదెల సత్యం .శ్రీనివాసరావు .శ్రీ కోట దుర్గ మార్కెట్ కళాసి యూనియన్ జాగా గోవిందరావు ,డి గౌరీ శంకర్ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిహెచ్ సంజీవి , భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు మజ్జి వీరమనాయుడు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దూసి దుర్గారావు రైతు సంఘం సీనియర్ నాయకులు ఖండాపు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసరాలు అందజేత



**గరుగుబిల్లి, మే20, మేజర్ న్యూస్:**ఆపదలో ఉన్న వారికి చేసే ఏ చిన్న సాయమైనా కొంతలో కొంత ఆదుకుంటుందనిపార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు పేర్కొన్నారు.ఈమేరకు మంగళవారం తన తండ్రి తెర్లి గౌరినాయుడు (డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 19వ వర్ధంతి సందర్భంగా గడిచిన కొద్దిరోజులు క్రితం మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో రెండు ఇళ్ళు,అలాగే చినగుడబ గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు దుప్పట్లు, తువాళ్ళు, చీరలతో పాటు 5.కేజీల బియ్యం అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,తమ తండ్రి వృత్తిరీత్యా కుష్టు రోగులకు 25 సంవత్సరాలు సేవలందించారని,వృత్తిలో సేవా భావంలో ఆయన మాకెంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయన్నారు. అనంతరం అక్కడి గ్రామాల్లో ఆరోగ్య సర్వే వివరాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ ప్రధాన కార్య దర్శి అక్కేన శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్ ఫలితాల్లో 95.86 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

### మొదటి ర్యాంకు సాధించిన మేకా మనోజ్

### ఫలితాలు విడుదల చేసిన ఏయూ వీసీ రాజశేఖర్

**విశాఖపట్నం, మే 20, మేజర్‌న్యూస్ :** ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్ – 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ విడుదల చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో అకడెమిక్ సెనేట్ హాలులో ఈ ఫలితాలను మంగళవారం ఆయన విడుదల చేశారు. ఇటీవల ఈ పరీక్షల కీని విడుదల చేసిన విషయం విధితమే. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 93 కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని ఒక కేంద్రంతో కలిపి మొత్తం 94 కేంద్రాల్లో రెండు సెషన్లలో ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఐసెట్ పరీక్షకు మొత్తం 37,572 మంది దరఖాస్తు చేసుకోగా, 34,131 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 32,719 మంది అర్హత సాధించారు. అంటే, ఉత్తీర్ణతా శాతం 95.86 శాతంగా నమోద్కెంది.

### ఐసెట్–2025 టాపర్లు వీరే...!

మేకా మనోజ్ 197.91 మార్కులతో మొదటి ర్యాంకు కైవసం చేసుకోగా, డి. సందీప్ రెడ్డి 179.51 మార్కులతో రెండో ర్యాంకు, ఎస్. కృష్ణ సాయి 178.51 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. అలాగే, వల్లూరి సాయిరామ్ సాత్విక్ 175.69 మార్కులతో నాలుగో ర్యాంకు, రావూరి మాధుర్య 175.45 మార్కులతో ఐదో ర్యాంకును దక్కించుకున్నారు. మే 10వ తేదీన ప్రాథమిక 'కీ' ని విడుదల చేసి, మే 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించారు. వచ్చిన అభ్యంతరాలను నిపుణుల బృందం పరిశీలించి, తుది 'కీ' ని రూపొందించింది. ఈ తుది 'కీ' ఆధారంగానే ఫలితాలను వెల్లడిరచారు. అర్హత సాధించిన విద్యార్థులు తమ ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. తదుపరి అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి త్వరలో విడుదల చేయనుంది.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



**సీతానగరం, మే 20, మేజర్ న్యూస్:** మండలంలోని గుచ్చిమి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఎంఎస్ఎన్ ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధి కూలీల మస్తరులను వెరిఫికేషన్ చేసి వారి పేర్లను చదివారు అలాగే ప్రభుత్వము నిర్ణయించిన నిర్దేశించిన సమయంలో వేతనదారులు పనిచేయాలని సాంకేతిక సహాయకులు ఇచ్చిన కొలతలు మేరకు పనులు చేస్తే కూలు కిట్టుబాటు అవుతుందన్నారు ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలని పనులు చేసే ప్రదేశాలలో టెంట్లు వేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## మండల టీడీపి కమిటీ నియామకం పై హర్షం.!

### స్థానిక ఎన్నికల గెలుపు దిశగానే ఈ కమిటీ.!



**మెరకముడిదాం మే 20 మేజర్ న్యూస్:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి. రామ్ మాలిక్ నాయుడు చేతుల మీదుగా సోమవారం నియామకం జరిగిన మెరకముడిదాం మండల టిడిపి కార్యవర్గం పై ప్రశంసలు వర్షం కురుస్తుంది.మండలం లో ప్రతీ గ్రామం నుండి ఈ కమిటీ నియామకం పై హర్షాతి రేఖాలు వ్యక్త మవుతున్నాయి. మండలం లో గల 29 గ్రామ పంచాయితీలలో సీనియర్లను గుర్తించి, పార్టీకీ వారు చేసిన సేవలకు ప్రతిఫలం దక్కడం పై మండల యావత్తు టీడీపీ పార్టీ ఉబ్బి తబ్బిబ్బు అయిపోతుంది. ఇదే జోష్ తో మండలం లో ఏర్పడిన ఈ నూతన కమిటీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలును తమ భుజా స్కందాలు పై వేసుకొని మండలం లో ఉన్న 29 సర్పంచ్ లు, 16 ఎంపీటీసీ స్థానాలు గెలుచు కొనేటట్లు పని చేయాలని,అలాగే మండలం లో పార్టీ వీక్ గా ఉన్న పంచాయితీలకు కమిటీ సహకారం అందించి,అలాంటి పంచాయితీలు ను బలోపేతం దిశగా తీసుకువెళ్లాలని, పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అధిష్టానం కమిటీకి అప్పగించిన గురుతర బాధ్యతను, మండల కమిటీ లో చోటు దక్కించుకున్న నిష్ణాతులైన సీనియర్ లు నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేస్తారన్న ఆశాభావం మండల తెలుగు దేశం పార్టీ అందరిలో వ్యక్తం అవుతోంది. అన్ని వర్గాలను సమ తూకంలో టీడీపి కమిటీ నియామకం చేసిన పార్టీ పెద్దలకు,మండల కార్య కర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీల్లో జూనియర్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జూనియర్ ఎన్‌టిఆర్ పుట్టినరోజు వేడుకలు



**పార్వతీపురం, మే 20, సూర్య మేజర్ న్యూస్ :** ఘనంగా జూనియర్ యన్ టి ఆర్ పుట్టినరోజు వేడుకలు పార్వతీపురం లో నందమూరి సేవా సంఘం అధ్యక్షులు యడ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టి నారాయణ, బూర్ల వెంకటేష్, రౌతు చిన్న, మక్కువ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పార్వతీపురం పాత బస్టాండ్ వద్దనున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జూనియర్ యన్ టి ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగ జరిగాయి.ముందుగా అభిమానుల చేతులమీదుగ స్వర్గియ నందమూరి తారక రామారావుగారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ( సిఐ ) మురళిధర్ చేతుల మీదుగ కేక్ కటింగ్ జరిగింది తదనాంతరం పట్టణ సీనియర్ తెలుగుదేశం నాయకులు బార్నాల సీతారం,గౌరవ కౌన్సిలర్ కోరాడ నారాయణరావు,సీనియర్ అభిమానులు చెవిటి వెంకటరమణ,కోల మధు,పాకల సన్యాసిరావు చేతులమీదుగ అన్న సమారాధన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముట్నూరు వెంకటరమణ,సుంకరి శ్రీను,బత్తిన మురళి,హనుమంతు రాము,రాగోలు దుర్గా ప్రసాద్ జైపాల్ శంకర్రావు,మరియు పెద్దఎత్తున అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్



**కురుపాం, మే 20, మేజర్ న్యూస్:** కురుపాం యస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్కె బాయ్ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రాన్ని కురుపాం తహసీల్దార్ రమణమ్మ గారు ప్రారంభించారు , ఆమె మాట్లాడుతూ ప్రయాణీకుల రద్దీ మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు దాహం తీర్చటానికి చలి వేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయం అని ముఖ్యంగా ఈ వేసవి తీవ్రత లో శరీరంలో నీటి శాతం తక్కువ అవ్వకుండా తరచూ మంచి నీరు మజ్జిక తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ దాతల సహకారంతో చలి వేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వీటిని స్థానిక యువత బాధ్యతగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి అరిక సునీత , మాజీ సర్పంచ్ పట్టిక మాసయ్య మరియు పొడి పంచాయితి మాజీ సర్పంచ్ రంగా రావు , స్థానిక యువత , మహిళలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## 15 మంది విశ్వబ్రాహ్మణ కళాకారులను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం



**గుమ్మలక్ష్మీపురం, మే 20 (మేజర్ న్యూస్).** శ్రీ శ్రీ శ్రీ వేపారమ్మ గ్రామ దేవత పండగ మహోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ కళామండలి వారిచే ప్రముఖ చిత్రకారుడు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు రుగడ శ్రీనివాసరావును మరియు 15 మంది పౌరాణిక కళాకారులను గుమ్మలక్ష్మీ పురంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొమ్మనబిల్లీ గౌరీశ్వరరావు మరియు విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలతోనే విధానాలు తిప్పుకొట్టాలి



**సీతానగరం మే 20 మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వర అన్నారు . మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలలో మార్పులు తీసుకురావడం ప్రైవేటు విధానాలలో రిజర్వేషన్ ఎత్తివేయడం ఉంటే అంశాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని రైతులు వ్యవసాయ కార్మికుల పట్ల వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఈ విధానాలను కార్మిక కర్షక చట్టాల్లో మార్పులకు వ్యతిరేకంగా రేపు జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు భాగస్వామి ఈ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి జ్యోతిలక్ష్మి. రైతు సంఘం జిల్లా నాయకులు బి అప్పారావు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ కృష్ణ .గ్రీన్ అంబాసిడర్ నాయకులు గౌరీ తో ప తోపాటు వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.




## అవినీతి అనకొండ అలజంగి జోగారావు

### ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, మే 20, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అవినీతి అనకొండ అని అలాంటి అవినీతిపరుడు నిజాయితీగా రాజకీయం చేస్తున్న తనపై తప్పుడు ప్రచారాలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఎద్దేవా చేశారు. మంగళవారం తన టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలజంగి జోగారావు ఆధార రహితంగా తనపై తప్పుడు విమర్శలు చేశారని దమ్ము ధైర్యం ఉంటే వాటిని రుజువు చేయాలని సవాల్ విసిరారు. బదిలీలకు డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపించిన జోగారావు ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ రికార్డులు టాంపరింగ్ చేయమన్నట్లు తహసీల్దారుపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఆరోపిస్తున్న మాజీ ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులపై చేస్తున్న ఫిర్యాదులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అవినీతి అధికారులను బదిలీ చేయించడం తప్పా అని ప్రశ్నించారు. గతంలో రెవెన్యూ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి వందలాది పట్టాలు దోచుకున్న జోగారావుకు నిజాయితీపరులు అవినీతిపరులు గానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. చెట్టుకు చీర కట్టినా చొంగ కార్చే అలజంగికి అందరూ వ్యభిచారులు గానే కనిపిస్తారని మండిపడ్డారు. రాత్రి అయితే పరాయి మహిళ పక్కన లేకుంటే ఆయనకు పూట గడవదని దుయ్యబట్టారు. బండి దేవరకొండ మైనింగ్ విషయంపైనా తప్పుడు విమర్శలు చేస్తున్నారని, ఆరోపణలను రుజువు చేస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. వరద బాధితుల సహాయ నిధిని ముఖ్యమంత్రికి అందించలేదన్న ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు.దీనికి సంబంధించిన రసీదులను మీడియా ఎదుట ప్రదర్శించారు. వైసిపి చెందిన ఒక వ్యక్తి 10 వేల చెక్కును ఇచ్చారని అది చెల్లకపోవడంతో వెనక్కి ఇచ్చేసామని గుర్తు చేశారు చంద్రబాబును విమర్శించిన వ్యక్తి నుండి డబ్బులు ఎలా తీసుకుంటామని ఆయన ప్రశ్నించారు 2009 ఎన్నికల్లో కేవలం 32 లక్షల ఆస్తిపాస్తులు మాత్రమే ఉన్నాయని అఫిడవిట్ ఇచ్చిన జోగారావు ఇప్పుడు 300 కోట్లకు పైగా ఆస్తులు ఎలా కూడ పెట్టారని నిలదీశారు. ఇటీవల రెండు కోట్లకు పైగా ఆదాయ పన్ను చెల్లించారని వివరించారు. ఆయన తనపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అయితే జోగారావు చేసిన భూకబ్జాలకు అక్రమాలకు పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని వెల్లడించారు. గతంలో బొత్స కుటుంబం కాళ్లు పిసికిన జోగారావు ఇప్పుడు చిన్న శ్రీను కాళ్లు పిసుకుతున్నారని ఆక్షేపించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాను అడ్డగోలుగా దోచుకున్న చిన్న శ్రీను, బొత్స కుటుంబాన్ని తెగ పొగిడేస్తున్న జోగారావు, అవినీతి దందా అక్రమాల సామ్రాజ్యం ప్రజలందరికీ తెలుసునని తెలియజేశారు. ఇకపై జోగారావు కబ్జాకాండను మరింతగా వెలికి తీస్తానని ఎమ్మెల్యే విజయ చంద్ర తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## పేద కుటుంబాల సంక్షేమమే టీడీపీ లక్ష్యం





**గుమ్మలక్ష్మీపురం, మే 20 , మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురంలో కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ మినీ మహానాడు పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ,గూడు, గుడ్డ, నీడ అందించాలన్న ఆశయంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పేద వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.

అన్న నందమూరి తారక రామారావు ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమ కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 27, 28, 29 తేదీలలో కడప జిల్లాలో రాష్ట్ర స్థాయి మహానాడు నిర్వహించడం, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. నేను టిడిపి కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అటువంటి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేయడం మనందరి అదృష్టమని తెలిపారు. మంగళవారం నిర్వహించిన మినీ మహానాడులో నియోజకవర్గం పరిధిలోని 14 అంశాలను తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నెన్స్‌తో క్షణాల్లో పౌర సేవలు



**గరుగుబిల్లి, మే 20, మేజర్ న్యూస్:** ప్రజలకు పౌర సేవలను ఇంటి నుంచే పొందే విధంగా ప్రభుత్వం సరికొత్తగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకురావడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామ సచివాలయంలో మంగళవారం మన మిత్ర సేవలకు సంబంధించి బోర్డును ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ వాట్సప్ ద్వారా మనమిత్ర సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈమేరకు ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు తదితర వాటిని వాట్సప్ మనమిత్ర సేవలు ద్వారా వినియోగించుకోవాలని ఎంపీడీవో పైడితల్లి కోరారు. మండల ఇన్చార్జి ఈవోపిఆర్ డి చింతల వెంకటకురిమి నాయుడు మాట్లాడుతూ సచివా లయ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మన మిత్ర సేవల గురించి ప్రజల కు మరింత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు,గ్రామ రెవెన్యూ అధికారి మండంగి గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి

### ఆహ్వానించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గరుగుబిల్లి,మే 20,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, మంగళవారం తెలుగు దేశం పార్టీలో చేరారు.ఈమేరకు తెలుగుదేశం పార్టీలో చేరిన పెద్దింటి శ్రీధర్, ఏగిరెడ్డి సింహాచలంనాయుడు,ద్వారపురెడ్డి భాస్కరరావు, పెద్దింటి శ్రీరామూర్తి,తదితర నాయ కులు, కార్యకర్తలు, కురుపాము నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కురుపాం నియోజకవర్గం పరిశీలకులు ఆరేటి మహేష్ లు కండువాలు వేసి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన పెద్దింటి శ్రీధర్, సింహాచలంనాయుడులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయ న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రజా సంక్షేమము మరియు గ్రామాల అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తున్నారన్నారు. ఈకార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మఠ్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు, అంబటి తవిటినాయుడు(రాంబాబు), ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), కోట భరత్ కుమార్, ముదిలిబాబు విజయవాంకుసం, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**గరుగుబిల్లి, మే 20, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని శ్రీసత్యసాయిబాబా మందిరం ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ మేరకు ఉచిత కంటి వైద్య శిబిరంను ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు ఈవైద్య శిబిరము లో తనిఖీలు నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిభిరంలో రావుపల్లి గ్రామంతో పాటు కొత్తూరు,తదితర గ్రామాలకు చెందిన వారికి ఉచిత కంటి వైద్య శిబిరములో తనిఖీలు నిర్వహించారు.కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ లు అవసరమైన వారిని గుర్తించడం జరిగిందని ఆశయ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చుక్క జగమ్, పళ్ళెం భార్గవ్ రాము,మఠ్రా పు శంకరరావులు తెలిపారు.వైద్య శిబిరంలో ఆపరేషన్లకు గుర్తించిన వారిని విశాఖపట్నం శంకర్ ఫౌండే షన్ హాస్పిటల్ లో ఆపరేషన్లు చేయ డం జరుగుతుందని క్యాంపు కోఆర్డి నేటర్ సి హెచ్ వెంకటరమణ తెలిపారు.

### ఆడలి వ్యూపాయింట్‌లో

# మరో యువకుడు బలి





**సీతంపేట, మే 20, మేజర్ న్యూస్ :**పున్నాగ నరకం నుండి విముక్తి కల్పిస్తాడని తల్లిదండ్రులు ఆశలుకు పుత్రశోకం మిగిల్చి అందనంత దూరానికి అనంత లోకాలకు చేరాడు. వివరాల్లోకి వెళితే సీతంపేట ఎస్ టి కాలనీ కి చెందిన గిరిజాల శంకర్ (ఆర్టీసీ డ్రైవర్, టెక్కలి డిపో )గంగమ్మ దంపతులకు ఏకైక కుమారుడు వేణుమాదవ్( 24)తన చిన్నాన్న ప్రసాద్ సంశ రీకం ఈ రోజు (మంగళవారం ). ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులు పిల్లలు వేణు మాదవ్ తో పాటు చిన్నాన్న కుమారుడు తనీష్ (9) తండ్రి రామకృష్ణ (గిరి ), ఇంకొక చిన్నాన్న కొడుకు మనోజ్ (22) లేటు (ప్రసాద్ )మనోజ్ మిత్రడు వినోద్( 20) యలమంచిలి, వీరంతా ఆడలి వ్యూపాయింట్ మంగళవారం వెళ్లారు. తిరుగు ప్రయాణం లో ఆడలి వ్యూపాయింట్ టర్నింగ్ రోడ్డులో వేణుమాదవ్ నడుపుతున్న టూ వీలర్ బండి అదుపుతప్పి దాదాపు 500మీటర్లు లోయలో పడింది. వేణుమాధవ్ నడుపుతున్న టూ వీలర్ పై చిన్నాన్న కుమారుడు తనీష్ కు ఎడమ చెయ్యి గాయమయ్యింది. వినోద్, మనోజ్ పాలకొండ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందు తన్నారు. డ్రైవర్ శంకర్ చెల్లి కుమారుడు అంపోలు చరణ్ (18) క్షేమంగా ఉన్నాడు. చరణ్ తండ్రి సురేష్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. వీరంతా ఒకే కుటుంబ సభ్యులు కావడంతో బంధువులు, స్నేహితులు తో శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రి వద్ద కన్నీటి పర్వమయింది. ఈ విషాద సంఘటనలోనూ తండ్రి శంకర్ తల్లి గంగమ్మ పెద్ద మనసుతో కుమారుడు వేణుమాదవ్ రెండు కళ్ళు కిమ్స్ ఆసుప్రతికి దానం చేశారు. ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులను ఐటీడిపి కోర్డినేటర్ ఐ పవన్, చెంద్రశేఖర్, వంశీ, శ్రీను, ఉపేంద్ర, స్వప్న డీప్, కన్న, తనూజ్, తదితరులు పరామర్శించారు. స్థానిక ఎస్ ఐ అమ్మన్నరావు సంఘటనా స్థలం ఆడలి వ్యూపాయింట్ ను పరిశీలించి ప్రమాద సంఘటనపై ఆరాతీసారు. మృతుడు చిన్నాన్న రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అమ్మన్నరావు కేసు దర్యాప్తు చేపట్టారు. ఏఎస్ఐ సంజీవ్ రావు పాల్గొన్నారు.

### ఆడలి మృత్యు ఘోషకు అంతం లేదా?

ఆడలి వ్యూపాయింట్ ప్రారంభమాయ్యాక వేణు మాదవ్ తో సహా దాదాపు ఆరుగురు చనిపోయినట్టు విశ్వస నీయ వర్గాలు సమాచారం. ఇప్పటికే పోలీసులు హెచ్చ రిక బోర్డులు కుసిమి, కిత్తలు పాడు వద్ద ఏర్పాటు చేశారు. టూరిస్ట్ లకు అవేమి చెవికి ఎక్కడం లేదు. ఇటువంటి సంఘటనలుతో అధికార యంత్రాంగం స్పందించింది. మన్యం జిల్లాకలెక్టర్ ప్రసాదరావు, ఐటీ డి ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి, నేత్రుత్వం లో రక్షణ గోడ నిర్మిచేందుకు నిధులు మంజూరు చేశారు. గోడ నిర్మానానికి గోతులు కూడా తీశారు. ఈ లోగా ఈ ప్రమాదం జరిగింది. ఐయితే రక్షణ గోడ నిర్మించేవరకు ఆడలి వెళ్లేందుకు అనుమతి లేకుండా పూర్తిగా ఆడలి రోడను మూసివేయాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మరో మృత్యు ఘోష జరక్కుండా మరి అధికార యంత్రాంగం ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## నాటు సారా రహిత మండలం తీర్చిదిద్దాలి: ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పద్మావతి




**సీతానగరం, మే 20, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగముగా నాటు సారా రహిత గ్రామాలుగా మండలాలుగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి అన్నారు. మంగళవారం సీతానగరం మండలం ఎంపీడీఓ కార్యాలయం లో మండల అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ.మండలంలో నాటు సారా రహిత తీర్చిదిద్దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్., తహసీల్దార్ , ఏఎస్ఐ , ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ . సిబ్బంది, తో పాటు పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మినీ మహానాడుకు తరలి వెళ్ళిన టిడిపి నాయకులు



**గరుగుబిల్లి, మే20, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గంకు సంబం ధించి గుమ్మలక్ష్మీపురంలో శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంకు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఈనెల 27వ తేదీ నుంచి రాష్ట్ర స్థాయిలో మూడు రోజులు పాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమం ముందు నియోజకవర్గస్థాయిలో మినీ మహా నాడును నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది.ఈమేరకు మండలము నుంచి తెలుగుదేశం పార్టీ నాయ కులు అక్కేన మధుసూదనరావు, మఠ్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి తవిటినాయుడు (రాంబాబు), ద్వారపురెడ్డి సత్యన్నారాయణ (సత్తిబాబు),కోట భరత్ కుమార్ (సుమన్), ఎడ్ల శ్రీనివాసరావు,నల్ల తిరుపతినాయుడు,ముదిలిబాబు విజయవాంకుశం,మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్, ద్వారపు రెడ్డి శేఖర్, తదితర నాయ కులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందివ్వాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 20 (మేజర్ న్యూస్):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందివ్వాలని ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్. డి.వి.జి శంకరరావు అన్నారు. ఈమెరకు మంగళవారం గుమ్మలక్ష్మీపురం వచ్చిన సందర్భంగా మండలంలోని తాడికొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి సదుపాయాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై అరతీశారు. వృత్తి రీత్యా వైద్యుడు ఆయన సందర్భంగా జ్వరంతో చికిత్స పొందుతున్న బాలుడ్ని పరీక్షించారు. ఆరోగ్య స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల ఏజెన్సీ లో జ్వరాల తీవ్రత పెరుగుతున్నాయని, మెరుగైన వైద్యం జ్వరపీడితులకు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రత్యేక ధ్రుష్టి సారించాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేసారు. దీనికి ముందు ఆయన తాడికొండ గ్రామంలో మాతృ వియోగం పొందిన సాక్షి రిపోర్టర్ జి. పెంటయ్యను పరామర్శించారు.

## కడపలో జరిగే మహానాడును విజయవంతం చేయాలి




మునగపాక, మే 21, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా మంగళవారం ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు, ఈ తిరంగా యాత్రలో నియోజకవర్గ టిడిపి నాయకులు పప్పల చలపతిరావు, ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన అడ్డరోడ్లో జరిగే మినీ మహానాడు, అలాగే 27వ తేదీన కడపలో జరగబోయే భారీ మహానాడుకు ఎలమంచిలి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు బయలుదేరాలని పిలుపునిచ్చారు, కంచు కోటగా ఉండే ఎలమంచిలి నియోజకవర్గం ను మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రతి కార్యకర్త మన కూటమి ప్రభుత్వ ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలలోనికి తీసుకువెళ్లి అందరికీ అందే విధంగా కృషి చేయాలని అన్నారు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఏటా మహానాడు నిర్వహించడం, అందులో ప్రజలకు ఉపయోగపడే తీర్మానాలు చేయడం ఆనవైతిగా వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, దాడి శివ, మల్ల వరాహ నరసింగరావు, ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లె రాజు,అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేష్ నియమించాలి..

### - మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు



నరసన్నపేట, మే 20, మేజర్‌న్యూస్: నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి మినీ మహానాడులో నరసన్నపేట మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి ఎన్నో పథకాలు రూపొందించి, తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం మనగడలో కార్యకర్త పాత్ర కీలకమని గుర్తించి కార్యకర్త సంక్షేమనిధి, భీమా వంటి వినూత్న పథకాలతో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో తనదైన శైలిలో ప్రయత్నించి,తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేసిన యువ నాయకులు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించేందుకు అందరూ ఆమోదం తెలియజేయాలని చిట్టిబాబు విజ్ఞప్తిచేసారు.మినీ మహానాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేష్ తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేస్తారని, లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ ముందుకు సాగాలని ప్రతిపాదిస్తూ చిట్టిబాబు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ తీర్మానాన్ని ఎమ్మెల్యే రమణమూర్తి ఆమోదిస్తూ జిల్లా పార్టీ పెద్దలకు, రాష్ట్రస్థాయి పార్టీ నేతలకు తీర్మాన కాపీలను పంపేందుకు ఆమోదం తెలిపారు.

## ముత్యాలంమ్మపాలెం హత్య కేసు 36 గంటల్లో ఛేదించిన పోలీసులు

### - హత్య లో పాల్గొన్న 7 మంది నిందితుల అరెస్ట్



పరవాడ, మే 20, మేజర్‌న్యూస్: మండలంలో గల ముత్యాలంపాలెం లో ఆదివారం రాత్రి వ్యక్తి మృతి కారణమైన 7గురుని అరెస్ట్ దీనిపై పరవాడ పోలీస్ స్టేషన్లో డిఎస్పి విష్ణు స్వరూప్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ముత్యాలమ్మ పాలెం కు చెందిన మైలపల్లి బంగార్రాజు అనే వ్యక్తిపై కత్తులు, రాళ్లతో దాడి చేసి హత్య చేసిన కేసును 36 గంటలలోనే ఛేదించి, మొత్తం 7 మంది నిందితులను మంగళవారం మధ్యాహ్నం అరెస్ట్ చేశామని తెలిపారు. హత్యకు గల కారణాలు, తమ దర్యాప్తులో అందిన సమాచారం మేరకు చింతకాయల ఎర్రయ్య అనే ముద్దాయి గతంలో మృతుడైన బంగార్రాజు వద్ద రూ.63,000అప్పుగా తీసుకున్నాడని ఆ మొత్తం నుంచి రూ.45,000తిరిగి ఇచ్చినా, ఇంకా రూ.18,000 బాకీగా ఉండగా, మృతుడు అప్పు విషయమై ఎర్రయ్యను పలు మార్లు అడగడం జరిగిందని అన్నారు.మృతుడు ఈ విషయం గురించి అందరికీ చెప్తూ తనపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నాడని ముద్దాయి అపోహపడుతూ మృతుని పై కక్ష పెంచుకున్నాడు. ఆ క్రమంలో 18 వ తేదీ రాత్రి పథకం ప్రకారం ముద్దాయిలు అందరూ కలిసి మృతుని పై దాడికి దిగారు. ఈ దాడిలో పాల్గొన్న నిందితులు కోవిరి కామేశ్ ఏ కామరాజు (ప్రథమ ముద్దాయి),కోవిరి శివాజీ. కోవిరి ముత్యాలు ఆర్మీ ముత్యాలు, చింతకాయల ఎర్రయ్య,కోవిరి ముత్యాలు,వాసుపల్లి ప్రవీణ్ కుమార్, కోవిరి ముత్యాలమ్మ, ఈ ఏడుగురు కత్తులు, రాళ్లు, ఐరన్ రాడ్‌తో బంగార్రాజుపై దాడి చేసి హత్య చేశారని అన్నారు. తొలుత తీవ్రంగా గాయ పడిన మృతుని బంధువులు గాజువాకఅర్ కె హాస్పిటల్ లో చేర్చగా అప్పటికే చనిపోయినట్లు చెప్పారు. ఘటనలో మృతుడి సోదరుడు మైలపల్లి పోలరాజు కూడా గాయపడ్డాడనీ అన్నారు. మృతుని భార్య మైలపల్లి బంగారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.కాగా ముత్యాలమ్మ పాలెం లో జరిగిన హత్య కేసులో నిందితులను పట్టుకునేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, నిందితులను పట్టుకోవడానికి పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ నేతృత్వంలో 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. ముద్దాయిలను పట్టుకోవడంలో పరవాడ సబ్ డివిజన్‌కు చెందిన సీఐలు గణేశ్ (అచ్యుతాపురం), నర్సింగరావు (రాంబిల్లి), పరవాడ ఎస్ఐలు బి.కృష్ణారావు, వి సత్యనారాయణ మరియు సిబ్బంది విశేషంగా శ్రమించారనీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి హత్యలో ఉపయోగించిన ఒక కత్తి, ఒక ఐరన్ రాడ్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు .ప్రస్తుతం ముత్యాలంపాలెం గ్రామంలో పరిస్థితిని పోలీసులు నిత్యం పర్యవేక్షిస్తూ, పటిష్ట బందోబస్తు చేపట్టారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన ఈ ఘర్షణను ఆసరాగా తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ హెచ్చరిస్తోంది.

## అగ్ని ప్రమాద బాధితులకు టిడిపి నాయకుల సహాయం



ఆనందపురం, మే 20, మేజర్‌న్యూస్: మండలం లొగిడిజాల గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్ని ప్రమాదంలో 3 పూరిళ్ళు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి . సమాచారం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న మాజీ సర్పంచ్ కోరాడ రాము, టిడిపి యువ నాయకులు కోరాడ వైకుంఠం కుటుంబానికి సహాయం నిమిత్తం 10 వేల రూపాయలు నగదు తో పాటు, నిత్యావసర వస్తువులు ఆహార పదార్థాలు, కుటుంబానికి అందించి, మేమున్నామంటూ వాళ్ళకి భరోసా కల్పించి అన్ని విధాల ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నవీన్ మరియు టిడిపి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సినగం రామకృష్ణ టిడిపి నాయకులు అప్పలరాజు. రమణ గ్రామపంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

### - కులాలు అహేతుకం - మతాలు నిషిద్ధం



దేవరాపల్లి, మే 20, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన దేవరాపల్లిలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని - జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కె.త్రినాధరావు సభ్యులు జి. కృష్ణ సూరప్పుడు, వి సురేష్ , బి పైడన్న , సత్యం, భవాని లు పాల్గొన్నారు.

## 24 గంటలలో ఉగ్గినపాలెం హత్య కేసు ముద్దాయిలు అరెస్టు



కశింకోట, మే 20, మేజర్‌న్యూస్: పోలీసులు విచారణలో పక్కుర్తి అప్పలనాయుడు అనే వ్యక్తిని ఓమ్మి శ్రీను,తన తండ్రితో(ఒమ్మి నూకరాజు) కలిసి ఉద్దేశపూర్వకంగా దాడి చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడమైనదనీ అనకాపల్లి ఇంచార్జ్ డి ఎస్ పి బి.మోహన్ రావు తెలియజేసినారు. కేసు కట్టిన 24 గంటలలో ముద్దాయిలును అరెస్టు చెయ్యడంలో కీలక పాత్ర వహించిన పోలీసులను అభినందించారు.దర్యాప్తు అధికారి అయిన సీఐ అల్లు స్వామి నాయుడు మరియు ఎస్ ఐ లు బి.లక్ష్మణరావు, పి. మనోజ్ కుమార్ లను కశింకోట పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేసినారు.

## ప్రపంచరికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే

### - ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి వరకు

### సముద్ర తీరం పొడవునా యోగా డే నిర్వహణ



విశాఖపట్నం, మే 20, మేజర్‌న్యూస్: ప్రపంచరికార్డు సృష్టించేలా 11వ అంతర్జాతీయ యోగా దేను జూన్ 21న విశాఖ జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొనునున్నందున, ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందన్నారు. మంగళ వారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ యోగా డే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు "యోగా మంత్" పాటించాలని,ఈనెల రోజులు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలన్నారు.ఇందుకోసం ప్రైవేటు వ్యక్తులు,శిక్షకులు,యోగా అసోసియేషన్లు,నిపుణులను భాగస్వాము లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ ఉదయం 6.30 నుంచి 8.00 గంటల మధ్యలో విశాఖ ఆర్ కె బీచ్ రోడ్లో 1000 మందితో ప్రాథమిక వేడుకలును ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ




**ఆమదాలవలస రూరల్, మే 20, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం దన్నానపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎ.గోపి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ ఉచిత శిక్షణ మూడు నెలల పాటు నిర్వహించి, పరీక్షలు జరిపి సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సు ద్వారా వివిధ పారిశ్రామిక సంస్థలలో ఉద్యోగాలు కల్పించబడునని తెలిపారు. ఇతర వివరాలకు 7569077449 నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు నిర్మాణం తో గ్రామస్తుల హర్షాతిరేకాలు



**నందిగాం, మే 20, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం వల్లభ రాయుడు పాడు - నరేంద్రపురం రోడ్డు నుండి మొజ్జాడ గ్రామానికి నూతన తారు రోడ్డు నిర్మాణం తో గ్రామ స్తుల ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు ప్రయాణం చెయ్యాలన్న ,అత్య వసర పరిస్థి తుల్లో నిండు గర్భిణులకు తీసుకుపోవాలన్న నానా అవస్థలు పడేవారు. ముందు ఉన్న ప్రభుత్వాలకి ఎన్నిసార్లు చెప్పినా మొర పెట్టు కున్నా పట్టిం చుకునే నాథుడే లేడని, ఈ కూటమి ప్రభుత్వం ద్వారా మా గ్రామానికి రోడ్డు నిర్మాణం జరిగింది అని సంతోషం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ చేశారు. సుమారు 1 కోటి 70 లక్షల తో నిర్మాణం చేసారు.

## ఉపాధి కూలీ కి తీవ్ర గాయాలు



**నందిగాం, మే 20, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం పెద్దలవునుపల్లి గ్రామం లో గల చెరువు లో ఉపాధి పని చేస్తుండగా పిలక.శ్రీరామ్మూర్తి (58) అనే ఉపాధి కూలీ వర్షానికి జారి పడి తీవ్ర గాయాలు అయ్యాయి..వెంటనే తోటి కూలీలు గ్రామం నుండి మంచం(డొలి) తీసుకువచ్చి వాటి సహాయం తో రోడ్డు వరకు మోసుకుని నందిగాం ప్రభుత్వ ఆసుపత్రి లో జాయిన్ చేసారు.ప్రస్తుతం ఆరోగ్యం నిలకడ గా ఉంది.అని వైద్యులు చెప్పారు. వర్షం తో ఉపాధి పనులు చేయడం వల్లనే ప్రమాదం జరిగింది అని గ్రామస్తులు చెప్తున్నారు. పని ప్రదేశం లో క్షేత్ర సహాయకుడు కూడా లేడు అని గ్రామస్తులు చెప్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

## ఏపీఆర్‌డీసీ సెట్‌లో పద్మావతి కి రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్



**నరసన్నపేట, మే 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశం కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఏపీఆర్‌డీసీ సెట్ లో స్థానిక పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థి ఆవల భవాని ప్రసాద్ రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించాడని కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఈ ర్యాంక్ పొందిన విద్యార్థిని కళాశాల చైర్మన్ పల్లి సూరిబాబు ,అధ్యాపకులు అభినందించారు.

## బాధితునికి రూ. 13,000 ఆర్థిక సహాయం అందజేత



**మెలియాపుట్టి, మే 20, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలానికి చెందిన సవర రమేష్ అనే జనసైనికుడు వృత్తిరిత్యా సెంట్రింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు మూడో అంతస్థ నుంచి కిందికి పడిపోవడంతో గాయాలపాలయ్యాడు. ఈ మేరకు శ్రీకాకుళం ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్ కు శ్రీకాకుళం జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్,పాతపట్నం బీజేపీ ఇంఛార్జ్ సలాన శరత్ కుమార్ రూ. 13000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, ప్రసాద్ , శంకర్, వీర మహిళలు జనసైనికులు ఉన్నారు.

## ప్రతి వేతన కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలి

**- లక్ష్యాలను చేరుకోకపోతే చర్యలు తప్పవు**

**- ఉపాధిహామీ పీడీ సుధాకర్**



**కోటబొమ్మాళి, మే 20, మేజర్‌న్యూస్:** మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రతి వేతన కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించాలని, ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వి. సుధకర్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలో గల కిష్టుపురం పంచాయతీలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, పశువుల షెడ్డులు, తోటలో ఫారంపాడ్స్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధిహామీ నిధులలో నిర్మాణం జరుగుతున్న సీసీరోడ్లు, డ్రైనేజీలకు సంబందించిన వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయన సిబ్బందిని సూచించారు. సిబ్బంది అంతా ఐక్యమత్యంతో పని చేసి మండలంకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. విధులలో అలసత్వం వహించిన క్షేత్రసహాయకులకు, సాంకేతిక సహాయకులకు చర్యలు తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్, ఈసీ టి. రాంబాబు, టీఏ, కుమారిస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి..



**నరసన్నపేట, మే 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సత్యవరం బైపాస్ వంతెనపై చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి చెందారు. నందిగాం మండలం పెంటూరు గ్రామానికి చెందిన పిన్నింటి దొరబాబు మంగళవారం శ్రీకాకుళం నుంచి తన స్వగ్రామానికి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దొరబాబు అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ పై ఉన్న తన మామయ్య సీతారామ్ కు గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ సహాయకులకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లు గా పదోన్నతి



**శ్రీకాకుళం, మే 20, మేజర్‌న్యూస్:** సీనియర్ సహాయకులకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లు గా పదోన్నతి కల్పిస్తూ, నియామకపు ఉత్తర్వులు పత్రాలను జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి పిరియా విజయ అందజేశారు.

1) డి.నరసింగ రావు, సీనియర్ సహాయకులు, మండల ప్రజా పరిషత్, సంతబొమ్మాళి వారిని, పదోన్నతి పై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, సంతబొమ్మాళి

2) ఎన్.సోమశేఖర్, సీనియర్ సహాయకులు, మండల ప్రజా పరిషత్, హిరమండలం వారిని, పదోన్నతి పై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, వంగర

3) ఎ. మార్కండేయ రావు, సీనియర్ సహాయకులు, మండల ప్రజా పరిషత్, కొత్తూరు వారిని, పదోన్నతి పై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రణస్థలం ...

4) కె.ఉమామహేశ్వర రావు, సీనియర్ సహాయకులు, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం వారిని, పదోన్నతి పై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళం లో

5) జి. మధుసూదన రావు, సీనియర్ సహాయకులు, డెప్యుటేషన్ పై SCSCS Ltd లో పనిచేస్తున్న వారిని, పదోన్నతి పై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పొందూరులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు గా పదోన్నతులు కల్పిస్తూ నియామకపు ఉత్తర్వులు ప్రతులను పై ఉద్యోగులుకు అందించియున్నారు. ఈ సంధర్భం గా జిల్లా పరిషత్ చైర్ పర్శన్ శ్రీమతి పిరియా విజయ మాట్లాడుతూ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు గా పదోన్నతి పొందిన ఉద్యోగులు కష్టపడి పని చేసి మీరు పనిచేసే కార్యాలయంనకు, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యానికి మంచి పేరు, ప్రతిష్ట లు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా , ముఖ్య కార్య నిర్వహణాధికారి, , డి. సత్యన్నారాయణ , శ్రీయుత ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం, సి. సెక్షన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ , రమేష్ , సి. సెక్షన్ సిబ్బంది పదోన్నతులు పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లను మెయిన్ టీచర్లుగా మార్చాలి

**: సి ఐ టి యు మండల కార్యదర్శి సత్య నారాయణ**




**చింతపల్లి, మే 20, మేజర్‌న్యూస్:** ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధి లో పనిచేస్తున్న మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ టీచర్లుగా మార్చాలని, గూడెం కొత్తవీధి సి ఐ టి యు మండల కార్యదర్శి గడుతూరి సత్య నారాయణ అన్నారు. ఏజెన్సీ లోని గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయితీ సచివాలయం వద్ద మహిళలు మంగళ వారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారా యణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మారుస్తానని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ లను అమలు చేయాలన్నారు. అలాగే:n కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి అప్పలనరస, జి దయ, వెంకటి బి.మీనాక్షి,కుమారి సుభద్ర కాసులమ్మ,తదితరులు పాల్గొన్నారు

## అన్నవరం గ్రామంలో క్రికెట్, వాలీబాల్ పోటీలు.

**– తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని పోటీల నిర్వహణ**

**– సర్పంచ్ సన్యాసి గావు**

**– ఎం పి టి సి సూరిబాబు**



**చింతపల్లి, మే 20, మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఎంతగానో దోహదపడతాయని అన్నవరం సర్పంచ్ పాంగి సన్యాసిరావు, ఎంపీటీసీ సభ్యుడు సూరి బాబు అన్నారు. మండలం లోని అన్నవరం పంచాయతీ కేంద్రంలో గడచిన నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి తీర్థ మహోత్సవాలను పురస్క రించుకొని క్రికెట్, వాలీబాల్ క్రీడా పోటీలు జరుగుతున్నాయని నిర్వాహకులు పాంగి సన్యాసిరావు, సూరిబాబు, కూటమి నాయకులు బండారు గంగరాజు, కేసుబాబు, వరహాలు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 జట్ల చొప్పున యువకులు క్రికెట్, వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారన్నారు.. ఈ సందర్భంగా మంగళవారం క్రికెట్ కు సంబంధించి కొక్కిరాపల్లి, అన్నవరం జట్లు పాల్గొన్నాయన్నారు. అదేవిధంగా వాలీబాల్ కు సంబంధించి నక్కమెట్ట, గొచ్చపల్లి జట్లు మధ్య పోటీలు జరిగాయ న్నారు. తుది పోరు బుధవారం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రీడాకారులు వివిధ గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రేడ్ 2 ఉపాధ్యాయుల

**– బదిలీల ప్రక్రియ ప్రారంభం**

**విశాఖపట్నం, మే 20, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కాబోతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్ లలో పనిచేస్తున్న గ్రేడ్ 2 ఉపాధ్యాయులలో బదిలీలు కోరుకునేవారు బుధవారం నుంచి ఆన్లైన్లో బదిలీల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## ప్రభుత్వ భవనాలే బారులు!

**– మహిళల భయాందోళన**

**– మందుబాబుల ఆగడాలపై పోలీసు నిఘా కరువు**



**సంతబొమ్మాళి, మే 20, మేజర్‌న్యూస్:** ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే మందుబాబులు పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ సంతబొమ్మాళి లో పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. మండల కేంద్రమైన సంతబొమ్మాళి లో ఒకవైపు ఉన్న రైతు భరోసా కేంద్రం, మరోవైపు అంగన్వాడీలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్, కమ్యూనిటీ హాల్ భవనాలు ఉన్న ప్రదేశంలో మందుబాబులు రెచ్చిపోతున్నారు. ఆ భవనాలలో మందు బాబులకు అడ్డగా మార్చుకొని అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా మద్యం సేవించడమే కాకుండా పేకాట కూడా ఆడుతున్నారని పలువురు వాపోతున్నారు. అక్కడ ఉన్న ప్రభుత్వ భవనాల సైతం మందుబాబులు వదలడం లేదని స్థానికులు అంటున్నారు. మద్యం సేవించిన అనంతరం బాటిల్ లను పగలగొట్టడం, పేకాటకార్డులను ఎక్కడపడితే అక్కడ చిందర వందరగా వేయడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. మద్యం పై ఎన్నో నిబంధనలు ఉన్నప్పటికీ మందు బాబులకు ప్రభుత్వ భవనాలు అడ్డాగా మారడం విస్మయానికి గురిచేస్తుంది. విచ్చలవిడిగా మద్యం తాగి ఖాళీ సీసాలు మిగిలిన తినుబండారాలు అక్కడే వదేసి వెళుతున్నారు. ఇన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ఇటువైపు ఏ ఒక్క పోలీస్ గస్తీకి రారని పోలీసులు వస్తారేమోనని భయం కూడా లేదని దీనివల్ల విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ సిగరెట్లు తాగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. సంతబొమ్మాళి- 2 వెల్నెస్ సెంటర్లపై ఆకతాయిలు సోమవారం అర్ధరాత్రి దాడి చేసి కిటికీ అద్దాలను పగలగొట్టారు. కిటికీ అద్దాలు పగలగొట్టడంతో గదులల్ల గాజు పెంకులతో నిండిపోయింది. దీంతో సిబ్బంది ఇబ్బందులను ఎదుర్కొంటూ గదులను శుభ్రపరిచారు. అలాగే మందుబాబులు మందు తాగి సీసాలు అక్కడే వదిలేయడం, పగలగొట్టడం, మల మూత్ర విసర్జన చేయడం వంటి పనులు నిత్యం చేయడంతో సిబ్బంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిపై స్థానిక సర్పంచ్ కు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. దీంతో కిటికీ అద్దాలు పగలడంపై సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశామని సిబ్బంది తెలిపారు. పోలీసుల కన్నేసి ఆకతాయిల చర్యలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## నా భూమిని ఇప్పించండి



**సంతబొమ్మాళి, మే 20, మేజర్‌న్యూస్:** మండలం కాపుగోదా యవలస గ్రామంలో సర్వేనెంబర్ 207-7 లో 22 సెంట్లు తన భూమిని ఇప్పించాలని రైతు సైన. ఆదినారాయణ కోరుతున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళ వారం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని గ్రామానికి చెందిన బన్నాడ. వీరస్వామి, సింహాచలం, వరహాలు, అంగ శంకర్ రావు, అంగ రాజారావు ఆక్రమించుకున్నారని అన్నారు. కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో తన భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించగా ఆక్రమించుకున్న వ్యక్తులు దౌర్జన్యంగా తనపై దాడి చేసి, భూమి మీదకు వస్తే చంపేస్తా అంటూ బెదిరిస్తున్నారని ఆదినారాయణ వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్కు , ఎస్పీకి ఫిర్యాదు చేశానని అన్నారు. నా భూమి నాకు రాకపోతే ఆత్మహత్య శరణ్యమని ఆదినారాయణ అంటున్నారు. దీనిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని

## 2వేల మంది భక్తులకు ప్రసాదం



(ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు)

**అరకులోయ, మే 20, మేజర్‌న్యూస్:** అరకులోయలో కొలువు దీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని కల్యాణోత్సవాల కమిటీ, ఆలయ అభివృద్ధి కమిటీ సంయుక్తంగా మంగళవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించాయి. ఈనెలలో వరుసగా మూడు రోజులపాటు శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను నిర్వహించి ఆ భక్తి భావ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీలు నారాయణ సేవా కార్యక్రమాలను చేపట్టాయి. స్థానిక ఈ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో 2వేల మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు. మునుపెన్నడూ లేని విధంగా భక్తులు బారులు తీరి దైవప్రసాద్దాన్ని స్వీకరించడం విశేషం.

## ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుంటే ఉద్యమం

**– ఆదివాసీ గిరిజన సంఘం నేతల హెచ్చరిక**




**అరకులోయ, మే 20, మేజర్‌న్యూస్:** ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోతే ఉద్యమిస్తామని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ హెచ్చరించారు. స్థానిక గిరిజన సంఘం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఉన్నత విద్యాభ్యాసం చేసి ఇళ్లల్లో ఖాళీగా ఉన్న గిరిజన నిరుద్యోగుల ఉపాధి కోసం ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మెగా డీఎస్సీ నుంచి ఏజెన్సీ పోస్టులు మినహాయించాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన ఆదివాసులకు మాయ మాటలు చెప్పి, మభ్యపెట్టి చివరకు కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం ఇంతవరకు తీసుకోకపోవడం భావ్యంగా లేదని ఆయన విమర్శించారు. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కోసం చివరి అస్త్రంగా రైల్ రోకో చేపట్టి నిరసన వ్యక్తం చేయడానికి సన్నద్ధం అయిన ఆదివాసులతో అధికార యంత్రాంగం చర్చలు జరిపి చల్లబరిచిందని ఆయన చెప్పారు. ఈనెల 20వ తేదీ సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆదివాసుల వంద శాతం రిజర్వేషన్, ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాల చట్టాలపై చర్చించి తగు న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చిన పాలకులు, అధికారులు ఆ దిశగా సమావేశంలో ప్రస్తావించి చర్చించకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి గిరిజనులు అంటే చిన్న చూపా? లేక సవతి తల్లి ప్రేమ చూపి కాలాన్ని వెళ్లబుచ్చాలని చూస్తుందో అంతు చిక్కడం లేదని ఆయన చెప్పారు. ఏది ఏమైనప్పటికీ ఈ విషయంపై కూటమి ప్రభుత్వం వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు జి.బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మ్యూజికల్ చైర్ పోటీలు




**డుంబ్రిగుడ, మే 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయాధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



**డుంబ్రిగుడ, మే 20, మేజర్‌న్యూస్:** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై 9న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలతో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించి, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26వేలు చెల్లించి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వలన జరిగే అనర్ధాలపై అవగాహన

**- ఎం పి టి సి సభ్యుడు మోహన రావు**



**చింతపల్లి, మే 20, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు వలన జరిగే అనర్ధాలపై కిషోర బాలికలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని, గొందిపాకలు ఎం పి టి సి సభ్యుడు.తాంబె లి మోహన రావు అన్నారు . మంగళ వారం చింతపల్లి మండలం గొంది పాకలు పంచాయతీలోని తాడిపాలెం గ్రామంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.అలాగే ఆడపిల్లల పట్ల లింగ వివక్షత చూపించరాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా సంరక్షణ అధికారిణి రత్న కుమారి, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తో పాటు గ్రామస్తులు, మహిళలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో, కిషోర బాలికలు, మహిళలు, గ్రామస్తులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## తెదేపా బలోపేతానికే గ్రామ కమిటీలు ఏర్పాటు

**: క్లస్టర్ ఇంచార్జ్ భీమన్న**



**చింతపల్లి, మే 20, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలు ఎంతగానో దోహ దపడతాయని ఆ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ వంతల భీమన్న అన్నారు. ఆ పార్టీ పాడేరు నియోజక వర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు చింతపల్లి మండల అధ్యక్షు డు కిల్లో పూర్ణచంద్రరావు సూచనల తో చౌడుపల్లి పంచాయితీ కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ సీనియర్ నాయకులు గొల్లోరీ మంగు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వీరబాబు ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ కమిటీ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షు లుగా కొర్ర మధు,, గడుతూరి బుజ్జిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీతోనే మన్య ప్రాంతం లో అభివృద్ధి సంక్షేమ పథకా లు ప్రతి ఒక్కరికి అందు తున్నాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో అభివృద్ధి కుంటు పడింద న్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మండలంలో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసు కునేందుకు గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బరోపేతం చేసేందు కు గ్రామ కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు, ఈ కార్య క్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వర రావు, చౌడుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు చితుకుల దొర, నాయకు లు ఎస్ నాగం నాయుడు, గోసరెడ్డి సోమేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ లోకేష్, గణపతి, బాలరాజు, సీతారాం, ప్రసాద్, రాము కృష్ణ, చంటిబాబు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయండి

**: సిపిఐ మండల కార్యదర్శి పోతురాజు**



**చింతపల్లి, మే 20, మేజర్‌న్యూస్:** మన్య ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి లో శాఖ కార్యదర్శులు కృషి చేయాలని ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు. మండలం లోని లోతుగెడ్డ పంచాయతీ బౌర్తి గ్రామంలో మంగళ వారం శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ముందుగా బౌర్తి శాఖా కార్యదర్శిగా పోత్తూరు చిన్నా రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే క్రమంలో శాఖ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు, శాఖ కార్యదర్శు లతో పాటు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు గెమ్మెల కుజ్జన్న, సుబ్బారావు, కామేశ్వరరావు, మల్లేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అరకులోయ జి పి సి ఎం ఎస్ మేనేజర్ గా మురళీకృష్ణ



(నూతన మేనేజర్ కు స్వాగతిస్తున్న సేల్స్ మెన్)

**అరకులోయ, మే 20, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ (జి పి సి ఎం ఎస్) అరకులోయ బ్రాంచి మేనేజర్‌గా వి.మురళీకృష్ణ నియమితులయ్యారు. ఈయనను ఇక్కడ మేనేజర్ గా నియమిస్తూ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్,వైస్ చైర్మన్ కల్పన కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.కాశీపట్నం బ్రాంచి జి పి సి ఎం ఎస్ లో మేనేజర్ గా పనిచేసిన ఈయన ఇక్కడ మేనేజర్ గా బదిలీపై వచ్చారు. రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్,వైస్ చైర్మన్ ఉత్తర్వులు మేరకు వి. మురళీకృష్ణ జిపిసిఎంఎస్ అరకులోయ బ్రాంచ్ మేనేజర్ గా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన మేనేజర్ కు సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన నూతన మేనేజర్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా జీవితం మెరుగుపరచడమే చంద్రబాబు లక్ష్యం




(ప్రతిజ్ఞ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు)

**అరకులోయ, మే 20, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా జీవితం మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర తెలిపారు. స్థానిక పర్యాటకాభివృద్ధి సంస్థ హరిత వేలి రిసార్ట్స్ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మినీ మహానాడు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర తనదైన శైలిలో ప్రసంగించారు.పరిపాలనను బలోపేతం చేయడంతో పాటు మరింత సులభతరంగా సేవల్ని అందించాలన్న ఉద్దేశ్యంతో తమ పార్టీ అధినేత పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కృషి,తపన స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.తెలుగు ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నేటికీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించిన ప్రజలు ప్రతిష్టాత్మక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకు భారీ మెజార్టీతో పట్టం కట్టారని,ఈ నేపథ్యంలో తామంతా ఆయన అడుగుజాడల్లో ప్రజా సంక్షేమాన్ని కోరి పనిచేస్తున్నట్టు ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు గిరిజన అభివృద్ధి కోసం బృహత్తర ప్రణాళికను రూపొందించి నివేదించినట్టు ఆయన చెప్పారు.రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువనాయకత్వాన్ని బలపరచాలన్న సంకల్పంతో లోకేష్ పనిచేస్తున్నారని,ఈ మేరకు నేటితరం యువతీ,యువకులు ఆయన బాటలో పయనించి రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని ఆయన కోరారు.సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్,కొణిదెల పవన్ కళ్యాణ్ గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేశారని ఎస్.దొన్నుదొర తెలిపారు.మినీ మహానాడు సభలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సబ్బవరపు గణేష్, నియోజకవర్గ ఇన్చార్జి హర్షవర్ధన్ హర్షవర్ధన్ మాట్లాడారు.అనంతరం టిడిపి నియమ నిబంధనల ప్రకారం తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మినీ మహానాడు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు శెట్టి.లక్ష్మణుడు, బాకూరి వెంకటరమణ రాజు, పెట్టెలి.దాసుబాబు,శెట్టి. బాబురావు,బూర్జలక్ష్మీ, వంతల.నాగేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధురవాడలోని జీవీఎంసీ పార్క్ స్థలాలను కాపాడండి

### – జిల్లా కలెక్టర్ కు సామాజిక కార్యకర్త రజిని వినతి





**మధురవాడ, మే 20, మేజర్న్యూస్:** జీవీఎంసీ జోన్ -2, మధురవాడలోని ప్రభుత్వ పార్కు స్థలాలు కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని కాపాడాల్సిందిగా సామాజిక కార్యకర్త చేకూరి రజిని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఏడవ వార్డు బొట్టవానిపాలెంలో ఈడబ్ల్యూఎస్ లేఔట్, స్వతంత్ర నగర్ లో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం గతంలో జీవీఎంసీ పార్కు అభివృద్ధి చేసిందన్నారు. పార్కులోని 150 గజాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆలయం పేరుతో కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై ఈ నెల ఐదున జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. కానీ నేటి వరకు అక్రమ నిర్మాణాలపై ఇటువంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అదే విధంగా ఏడో వార్డులోని కళానగర్ లో గల జీవీఎంసీ కృష్ణ నగర్ పార్కును కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. స్వతంత్ర నగర్ లోని బ్రహ్మంగారి గుడి ఎదురుగా గల మరో జీవీఎంసీ పార్కు స్థలాన్ని కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారన్నారు. వీటికి అనధికారికంగా కరెంటు మీటరలను కూడా వేసేసారని వెల్లడించారు. కబ్జాలను అరికట్టి ప్రభుత్వ పార్కు స్థలాలను కాపాడాల్సిన అక్కడి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఆక్రమణదారులకు మద్దతుగా వాటికి శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్, జీవీఎంసీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని పార్కులను కాపాడాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## విశాఖ ఉక్కు లో సమ్మె పాక్షికం

### – విధులకు హాజరైన పర్మినెంట్ ఉద్యోగులు
### – సమ్మెలో పాల్గొన్న 85 శాతం కాంట్రాక్ట్ కార్మికులు
### – నేటి నుంచి కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె



**గాజువాక ప్రతినిధి, మే 20, మేజర్న్యూస్:** కాంట్రాక్ట్ కార్మికులను విధుల నుంచి తొలగించ రాదని , ఉక్కు యాజమాన్య కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు నిచ్చాయి . ఐతే ఉక్కు పర్మనెంట్ ఉద్యోగులు పూర్తి స్థాయిలో విధులకు హాజరు కాగా కాంట్రాక్ట్ కార్మికులు 85 శాతం మంది సమ్మెలో పాల్గొన్నారు. మంగళవారం జనరల్ షిఫ్ట్ ఉద్యోగులకు ఏ షిఫ్ట్ కు రావాలని ఉక్కు యాజమాన్యం సర్క్యులర్ జారి చేసింది . ఉక్కు ఉద్యోగులు ఒక రోజు సమ్మె లో పాల్గొనక పోవడం గమనార్హం . కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు . ఉక్కు సమ్మె సందర్భంగా దక్షిణ మండల పోలీస్ విభాగం ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు . ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు . ఈ సమ్మెకు ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాల నేతలు డి.ఆదినారాయణ ,కె ఎస్.ఎన్ రావు ,మంత్రి రాజ శేఖర్, జె.అయోధ్య రామ్ తో పాటు ఉక్కు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు నమ్మి రమణ, మంత్రి రవి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్మికుల పట్ల ఉక్కు యాజమాన్యం కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న దని ,హక్కుల కోసం పోరాడుతున్న నేతలకు షోకాజ్. నోటీసులు ,సస్పెన్షన్ నోటీసు లు జారీ చేస్తున్నారని విమర్శించారు .తక్షణమే ఉక్కు యాజమాన్యం తన విధానాలను మార్చుకోక పోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జోరున వర్షం - అయినా ఆగని కార్మిక నినాదం



**గాజువాక ప్రతినిధి, మే 20, మేజర్న్యూస్:**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్యపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ ముఖద్వారం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1559వ రోజుకు చేరాయి. సమ్మె కారణంగా ఇక్కడ నిర్వహిస్తున్న రిలే దీక్షలో అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు హోరీరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొన్నారు. సమ్మె కారణంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గాజువాక సౌత్ సబ్ డివిజన్ పోలీసులు భారీగా మోహరించారు. స్టీల్ ప్లాంట్ బి,సి గేటు, మెయిన్ గేటుల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్య వైఖరిని తీవ్రంగా నిరసించారు. కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, షాకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా దుయ్యపట్టారు. అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ, ఎన్ రామారావు, మంత్రి రాజశేఖర్, అయోధ్య రాము తదితరులు మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటకరణ నుంచి కాపాడుకోవడం కార్మికుల జీవన్మరణ సమస్యగా మారిందన్నారు . విశాఖ స్టీల్ కార్మికుల ఉద్యమం ఒంటరి కాదని దీనికి దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలన్నీ మద్దతు ఇస్తున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశానికి ఆదాయాన్నిస్తూ లాభాలు అందిస్తుందని అందుకే ఈ ప్లాంట్ ను అంబానీ, అదానికి కట్టబెట్టాలన్న పాలకుల నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మిక పోరాటం సాగుతుందన్నారు. ఈ పోరాటాన్ని అణిచివేయడానికి కార్మికుల జీవనోపాధిని మింగేస్తూ ఆర్థిక ఇబ్బందులను సృష్టించి కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వము, యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని వారు తీవ్రంగా విమర్శించారు.

## విశాఖ జైలు ను సందర్శించిన న్యాయ శాఖ అధికారి



**ఆరిలోవ, మే 20, మేజర్న్యూస్:** విశాఖ సెంట్రల్ జైలు ను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా జైల్లో గల న్యాయ సహాయ కేంద్రం ను సందర్శించిన అనంతరం ఖైదీలతో వారి కేసులు గురించి మాట్లాడి, జైల్లో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైల్లో శుభ్రత ను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణ అధికారి ఎం. మహేష్ బాబు, ఉప పర్యేక్షణాధికారులు ఎన్. సాయి ప్రవీణ్, సిహెచ్. సూర్య కుమార్, జైలర్లు, సహాయ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రమేష్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు




**గాజువాక, మే 19, మేజర్న్యూస్:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వైఎస్ఆర్సిపి తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గాజువాక వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం కూర్మన్నపాలెం దీక్షా శిబిరంలో కూర్చున్నారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాలతో గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి సూచనల మేరకు పల్లా చిన్న తల్లి, బొడ్డ గోవిందు, ధర్మాల శ్రీనివాసరెడ్డి, చిత్రాడ వెంకటరమణ, సిరట్ల వాసు, డి.వి రమణ, మద్దాల అప్పారావు, మంత్రి శంకరనారాయణ, పల్లా పెంటారావు, పూల శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు. స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలంటూ నినాదాలు చేశారు.

## 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం .వి. వి .ప్రసాద్




**కొయ్యూరు, మే 20, మేజర్న్యూస్:** మండలంలోని రేవళ్లు పంచాయతీ, రేవళ్లు కాలనీ, శాంతి నగరం గ్రామంలో పది లక్షల రూపాయలు నిధులతో మంజూరైన 300 మీటర్లు సీసీ రోడ్డు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ జిసిసి చైర్మన్ ఎం. వి .వి .ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతా అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుందన్నారు .గత ప్రభుత్వ పరిపాలనలో నిర్వీర్యమైన పంచాయతీ అభివృద్ధి, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంద న్నారు. పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని, కూటమి ప్రభుత్వ పరిపాలన విధానాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిబోయిన చక్కరావు (చిన్న),రేవళ్లు పంచాయతీ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, కొయ్యూరు సర్పంచ్ మా కాడ బాలరాజు, ఐటిడీపీ ఇంచార్జ్ కురుజు శ్రీను బాబు, మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, సీనియర్ నాయకులు మేడిపోయిన సత్తిబాబు, మట్టపర్తి అప్పలరాజు, బేతాళ అప్పారావు, స్వామి, బాచి, మేంబర్ పద్మ, పండు,కాంట్రాక్టర్, జలుమూరు చంద్ర, జలుమూరు త్రిమూర్తులు, వి ఆర్ పి బెన్నమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తో అభివృద్ధి సాధ్యం

### - మినీ మహానాడులో ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, మే 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు మంగళవారం కోటలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అని తెలిపారు. ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. బొబ్బిలి నియోజకవర్గం లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల పలు గ్రామాల్లో సి సి రోడ్లు, కాలువలు కు నిధులు మంజూరు అయిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ,నాబొబ్బిలి, రామభద్రపురం, తెర్లాం, బాడంగి మండల నుంచి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీలో ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించిన కింగ్‌ఫిషర్ బీర్

**విశాఖపట్నం, మే 20, మేజర్‌న్యూస్:** తయారీదారులు, వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, కింగ్‌ఫిషర్ బీర్ యొక్క నిరంతర లభ్యతను నిర్ధారించడానికి హీనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్) ఆంధ్రప్రదేశ్‌లో తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించింది. కంపెనీ కార్యకలాపాల విస్తరణ పై యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జోర్న్ కెర్న్సన్ మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు , తక్కువ ఆల్కహాల్ పానీయాలకు అనుకూలంగా ఉండే నియంత్రణ మార్పులకు అనుగుణంగా ఈ విస్తరణ రాష్ట్రంలో యుబిఎల్ ఉనికిని మరింతగా విస్తరింప చేస్తుందన్నారు. పీక్ సీజన్లలో పెరిగే డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీని సిద్ధంగా ఉంచుతుందన్నారు. యుబిఎల్ ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో సొంత యాజమాన్యంలోని బ్రూవరీని నిర్వహిస్తోందని, దాని ప్రాంతీయ కార్యకలాపాలను మరింత విస్తరించటానికి సరఫరా చైన్ చురుకుదనాన్ని పెంపొందించడానికి కంపెనీ ఇలియోస్ బ్రూవరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి అదనపు సౌకర్యం ను లీజుకు తీసుకొందని చెప్పారు. ఈ విస్తరించిన సామర్థ్యం దీర్ఘకాలిక వృద్ధికి తోడ్పడుతుందని , ఆంధ్రప్రదేశ్ అంతటా పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మా కార్యకలాపాలను విస్తరించడానికి తాము ఆసక్తిగా ఉన్నామని, మా వినియోగదారులకు వారికి ఇష్టమైన బీర్‌ను మరింత మెరుగ్గా అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రాలో మా ఉత్పత్తి విస్తరణ కింగ్‌ఫిషర్‌ను ఇష్టపడేవారి పట్ల మా బీర్ల పోర్ట్‌ఫోలియో పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సులభంగా లభించేలా అధిక-నాణ్యత కలిగిన, స్థానికంగా తయారుచేసిన బీరును అందించడానికి మేము అంకితభావంతో కృషి చేస్తున్నామన్నారు. ఈ కొత్త సౌకర్యం రాష్ట్రంలో తమ దీర్ఘకాలిక వృద్ధి ఆశయాలను పెంపొందించడంతో పాటు వినియోగాన్ని ప్రోత్సహించే ప్రాధాన్యత ఎంపికగా బీర్‌ను ఉంచడం ద్వారా బీర్ విభాగాన్ని రూపొందించడంలో యుబిఎల్ యొక్క విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఉంటుందని చెప్పారు.

## పెదగదిలి లో రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీరు



**ఆరిలోవ, మే 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు, పెదగదిలి బి ఆర్ టి ఎస్ రోడ్డులో సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి రోడ్డంతా నిండిపోయి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఆ ప్రాంతం చెరువుల మారడంతో పాదచారులకు రోడ్లు కనబడక పనులకు వెళ్లేవారు ఇంటి వద్ద ఉండిపోయే పరిస్థితి నెలకొంది. బి ఆర్ టి ఎస్ రోడ్డు నిర్మాణం చేపట్టిన దగ్గర నుంచి ఈ విధంగా ఉందని స్థానికులు చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇక్కడ పరిస్థితిని ఎవరు బాగు చేయలేకపోతున్నారని వాపోయారు. కొండపై నుంచి వచ్చిన నీరు, కాలువ నీళ్లు, పొంగి రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి అక్కడ రోడ్డు లోతట్టుగా ఉండడంతో ఎటువైపుకు వెళ్లడానికి దారి లేక ఉండిపోతుంది. రానున్నది వర్షాకాలం కాబట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రతినిధులు పట్టించుకోని ఈ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరారు.

## చిట్టివలస రైతుబజార్ ప్రారంభించిన గంటా



**భీమునిపట్నం, మే 20, మేజర్‌న్యూస్:** చిట్టివలసలో రూ. 78 లక్షలతో నిర్మించిన రైతు బజార్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. 32 రైతు స్టాల్స్, 5 కమర్షియల్ షాపులు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ తాజా కూరగాయలు రైతుబజార్ లో అందుబాటులో ఉంచాలని రైతులకు, అధికారులకు సూచించారు. రైతుబజార్ లో పార్కింగ్, టాయ్ లెట్ల సౌకర్యాలను పరిశీలించారు. ఎప్పటి నుంచో కోరుకుంటున్న రైతుబజార్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, పిట్టా సురేష్, తమ్మిన సూరిబాబు, పరిమి భువనేశ్వరి, గరే సదానంద, మార్కెటింగ్ శాఖ ఏడీ యాసిన్, ఎమ్మార్వో కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కి భారీగా కార్యకర్తలు తరలి రావాలి

### : విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసు పిలుపు



**గాజువాక, మే 19, మేజర్‌న్యూస్:** ఈ నెల 27,28,29 తేదీలలో కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమానికి గాజువాక నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని విశాఖ నగర ప్రథమ పౌరుడు (మేయర్ ) పీలా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు మినీ మహానాడు మంగళవారం గాజువాక జగ్గు జంక్షన్ లో గల గాజువాక క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మా తెలుగు తల్లికి గీతంతో మొదలుట్టి టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళిర్పించారు. అనంతరం రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు మహానాడు ఏర్పాటు కార్యక్రమంలో ఉండడంతో తన సందేశాన్ని చరవాణి ద్వారా కార్యకర్తలకు తెలియచేశారు. ఈ మినీ మహానాడు కార్యక్రమం లో మేయర్ పీలా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో దూసుకు పోతుందని అన్నారు. రానున్న రోజులలో గాజువాక నియోజక వర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుస్తుందని అన్నారు. ప్రతి యేటా జరగబోయే మహానాడు ముందు ప్రతి నియోజకవర్గం లో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. గాజువాక లో టీడీపీ నేతలు తెలియచేసిన ప్రతి సమస్యలను మహానాడు ద్వారా పార్టీ అధిష్టానానికి తెలియచేస్తానని అన్నారు. అనంతరం కొన్ని తీర్మానాలు చేస్తూ ఆయా నాయకుల అభిప్రాయాలు, వారికి గల ఇబ్బందులను, భవిష్యత్లో చేయవలసిన కార్యక్రమాలు సభా ముఖంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ గాజువాక ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాసు జిల్లా స్థాయి నాయకులు, టీడీపీ కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసు, రాజాన రామారావు,పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, లేళ్ళ కోటేశ్వరరావు, బొండా జగన్, వార్డు అధ్యక్షులు, గోమాడ వాసు, రట్టి వాసు,అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు పాలనతో రాష్ట్రం స్వర్ణ యుగం



**పూసపాటిరేగ, మే 20, మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం స్వర్ణ యుగంగా మారనుందని మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కుర్రోతు బంగారు రాజు అన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు సభ పూసపాటిరేగ ప్రైవేట్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బంగారు రాజు మాట్లాడుతూ రాష్ట్రం వైకాపా ప్రభుత్వంలో పూర్తిగా దివాలా తీసింది అని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్ర పగ్గాలు చేపట్టాక ఇటు సంక్షేమ రంగంలోనూ అటు అభివృద్ధి రంగంలోనూ రాష్ట్రం ముందుకు వెళ్తుంది అన్న విషయాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలకు బంగారు రాజు వివరించారు. రాష్ట్రం 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే అది సాధ్యమన్నారు. లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశల రేయింబవళ్లు కష్టపడుతున్న విషయాన్ని వివరించారు. నియోజకవర్గంలో సాగునీటి వనరులతో పాటు ఉపాధి కల్పనపై పలు తీర్మానాలను చేయగా వాటిని నాలుగు మండలాలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నారాయణస్వామి నాయుడు, తెదేపా నాయకులు చిన్నం నాయుడు, చంద్రశేఖర్, అప్పలనారాయణ, భాస్కరరావు, శంకర్రావు, సత్యనారాయణ, జగన్నాథం, గోపి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన లేబర్ కోడ్ రద్దు చేయాలంటూ సమ్మె

**లక్కవరపుకోట మే 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని హాస్టల్ జంక్షన్ వద్ద సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ వలన తమకు నష్టం వాటిల్లుతుందని కార్మిక హక్కులు కాలరాశి కార్పొరేట్లకు మేలు చేసేలా ఈ చట్టాలు ఉన్నాయని కార్మికులుగా అన్యాయం జరిగే ఈ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేసి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ 20వ తారీఖున ఒక్కరోజు సమ్మెలో కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి తమకు డిమాండ్లపై నినాదాలు చేశారు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాల వలన కార్మికుల కంటే కార్పొరేట్లకే మేలు జరుగుతుందని కార్మికులకు కనీస హక్కులు కూడా లేకుండా కాల్ రాసే విధంగా ఈ చట్టాలు ఉన్నాయని వీటిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ మే 20 న దేశ వ్యాప్త సమ్మెలో తాము కూడా పాల్గొన్నట్లు ఎల్కోట మండల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్స్



ఇంకా ఔట్సోర్సింగ్ కార్మికులు ఆశాలు అంగన్వాడీలు పారిశుద్ధ కార్మికులు అందరూ కూడా తెలియజేశారు ప్రభుత్వ విధానాలను దిగిపెట్టారు కనీస వేతనాలు లేక ఆర్థికంగా చిదిగిపోతున్న కార్మికులకు అండగా నిలవకుండా ప్రభుత్వాలు లక్షల కోట్లు అర్జించే కార్పొరేట్లకు అండగా నిలిచే విధంగా చట్టాలు చేయడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు జిల్లా కార్యదర్శి కె సురేష్ జిల్లా కార్యదర్శి తరిని వెంకట రమణ గాడి అప్పారావు సుదారరాణి అప్పలనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.